నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
ఆదివారం
18-2-2024
పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



# ఎన్ని పార్టీలు కలిసొచ్చినా గెలుపు వైసీపీదే

## ఉత్తరాంధ్రా నేతలతో సమీక్షలో వైవీ సుబ్బారెడ్డి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** ఎన్ని పార్టీలు కలిసొచ్చినా రానున్న ఎన్నికల్లో వైసీపీదే గెలుపని వైసీపీ ఉత్తరాంధ్రా సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. విశాఖలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ఉత్తరాంధ్రా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు, నియోజక వర్గ సమన్వయ కర్తలు, మాజీ ఎమ్మెల్యేల తో శనివారం ఉదయం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లడుతూ జగన్ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పాలన వైసీపీకి మరింత బలం చేకూర్చుతాయని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ నాయకులంతా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ ని గెలిపించడమే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. పార్టీ నాయకులు విజయం పై ధీమా తో నిర్లక్ష్యంగా ఉండవద్దని సూచించారు.

సంక్షేమ పథకాల వల్లే రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎవరైతే ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారో వారికి వైసీపీని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని సూచించారు. టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ ఎన్ని యాత్రలు, డ్రామాలు చేసినా ప్రజలు ఆయనను నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు గుడివాడ అమర్నాథ్, ధర్మాన కృష్ణ దాస్, సీదిరి అప్పలరాజు, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యేలు గొల్ల బాబురావు, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లిగణేష్ కుమార్, పుష్ప శ్రీ వాణి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, విశాఖ ఉత్తర నియోజకవర్గం కేకే రాజు, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, తైనాల విజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు చిన్న శీను, చొక్కాకుల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# జగన్‌కు ఇంకొక్క అవకాశమిస్తే..ఇళ్లను దోచేస్తారు..

### - ఉత్తరాంధ్ర గర్జనతో తాడేపల్లి పిల్లి భయపడింది
### - జగన్ కట్టిన ప్యాలెస్‌ను అధికారంలోకి రాగానే ప్రజలకు అంకితం చేస్తా : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

సీఎం జగన్‌కు ఇంకొక్క అవకాశం ఇస్తే మన ఇళ్లను కూడా దోచేస్తారని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ అన్నారు. శనివారం సాయంత్రం భీమిలి నియోజకవర్గంలో జరిగిన శంఖారావం సభలో ఆయన ప్రసంగించారు. ఉత్తరాంధ్ర గర్జనతో తాడేపల్లి పిల్లి భయపడిందని ఎద్దేవా చేశారు. విశాఖలో సొంత ఎంపీ కుటుంబాన్ని



కిడ్నాప్ చేస్తే మన పరిస్థితి ఏంటి..? అని ప్రశ్నించారు. జగన్ షర్ట్ మడత పెడతారని అంటేనే.. తాము కుర్చీ మడత పెడతామని అన్నామని అందువల్ల వైసీపీ నేతల మనోభావాలు దెబ్బతిన్నాయని అంటున్నారని చెప్పారు. విశాఖ ఎంపీగా పక్క జిల్లా నుంచి ఒకరిని తీసుకొచ్చారని చెప్పారు. జగన్ పార్టీలో బీసీలకు న్యాయం జరగటం లేదని... దళితులు అంటే గౌరవమే లేదని.. ఆ పార్టీ నేతలే చెబుతున్నారని అన్నారు. బీసీలపై దొంగ కేసులు పెట్టీ జైలుకు పంపించారని హెచ్చరించారు. బడుగు వర్గాలు అంటే జగన్‌కు చిన్నచూపు అని చెప్పారు. తానంటే జగన్‌కు భయమని సెటైర్లు వేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా తగ్గేదేలేదని సవాల్ విసిరారు. గాలి పైన కూడా ఈ సైకో ముఖ్యమంత్రి పన్ను వేస్తారని ఆరోపించారు. విశాఖలో పెద్ద ఎత్తున, భూకబ్జాలు కుంభకోణాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ ప్రభుత్వం జీవీఎంసీనీ అవినీతిమయం చేసిందన్నారు. రూ. 500 కోట్లతో జగన్ కట్టిన ప్యాలెస్‌ను టీడీపీ అధికారంలోకి రాగానే ప్రజలకు అంకితం చేస్తామన్నారు. టైం డేట్ రాసుకోవాలని... హైదరాబాద్‌కు ధీటుగా విశాఖను తీర్చిదిద్దుతామని తెలిపారు. భీమిలికు తనకు ఒక ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. భీమిలినీ తన గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. అప్పట్లో అరగంట మంత్రిగా అవంతి శ్రీనివాస్ ఫేమస్ అయ్యారని.. ఆయన ఏమైనా జిల్లా అభివృద్ధికి పనికి వచ్చారా..? అని ప్రశ్నించారు. అవంతి చేసింది ఒకటే రాసలీలల ఫోన్ కాల్స్.... షార్ట్ విప్పి వీడియో కాల్స్ ఇవే చేశారని సెటైర్లు వేశారు. భీమిలిలో ఇప్పటి వరకు రూ.2500 కోట్ల రూపాయల భూములును దోచేశారని మండిపడ్డారు. టీడీపీ - జనసేన కూటమి మధ్య చిచ్చు పెడుతున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు సూపర్ 6ను ప్రతి గడపకు తీసుకువెళ్లాలని నారా లోకేష్ పిలుపునిచ్చారు.

**శృంగవరపుకోటలో..**

సీఎం జగన్ చెప్పేవన్నీ అబద్ధాలేనని, ఆయన అన్ని వర్గాలకు మోసగించారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. వైసీపీ హయాంలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. విజయనగరం జిల్లాలో శృంగవరపుకోటలో శనివారం నిర్వహించిన 'శంఖా రావం'లో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్, వైసీపీ నేతలపై విమర్శలు చేశారు. మద్య నిషేధం చేశాకే ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్.. మద్యాన్ని నిషేధించారా? అని ప్రశ్నించారు. అభివృద్ధి కోట శృంగవరపుకోటని అవినీతి కోటగా

# మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్ జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సభ్యులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా జిల్లా ఎస్పి జి.ఆర్.రాధికతో కలసి మత్తు పదార్ధాల నివారణ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంపై (నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ పదార్థాలు) జిల్లాస్థాయి కమిటి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకాన్ని, రవాణాను అరికట్టడానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వీటి బారిన పడితే యువత జీవితాలు నాశనం అవుతాయని, అందువల్ల వీటి వినియోగంవల్ల కలిగే అనర్ధాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకాన్ని వాటి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల పట్ల ప్రజల్లో సంపూర్ణ అవగాహన కల్పించడమే వీటి నియంత్రణకు మేలైన మార్గమని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో

మిగతా 2లో

# ఎన్నికల ఏర్పాట్లపై వేగం పెంచిన ఈసీ

## జిల్లా ఉన్నతాధికారులకు సీఈవో కీలక ఆదేశాలు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్?లో సార్వత్రిక ఎన్నికలకు గడువు దగ్గర పడుతుండటంతో ఎన్నికల కమిషన్ అధికారులు వేగం పెంచారు. దేశమంతా లోక్ సభ ఎన్నికలు జరుగుంతుండటంతో పాటు ఆంధ్రప్రదేశ్?లో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. 2014లో ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన సమయం, ఎన్నికలు జరిగిన సమయాన్ని ప్రాధమికంగా పరిగణనలోకి తీసుకుని ఎన్నికల సంఘం అధికారులు ఏర్పాట్లపై ముందుకెళ్తున్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు ఇతర ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు జిల్లా స్థాయి అధికారులకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా పలు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీలతో సమావేశాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా జరిగేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు ఈసీ అధికారులు. తాజాగా ఎన్నికల సన్నద్ధ త, ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లతో ఏపీ సీఈవో ముకేశ్ కు మార్ మీనా వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. జిల్లాలవారీగా ఎన్నికల ఏర్పాట్లపై అధికారులను వివరా లు అడిగి తెలుసు కు న్నారు. ఎన్నికల సి బ్బంది నిర్వహణ, ఓటర్ లిస్ట్ తయారీ, ఓటర్ కార్డుల పంపిణీ, పోలింగ్ స్టేషన్లలో కనీస వసతులు ఏర్పాట్లపై, శాంతిభద్రతలపై జిల్లాల అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఓటర్ జాబితా తయారీ, శాంతిభద్రతలపై కీలక సూచనలు చేశారు.

**ఓటర్ జాబితా తయారీపై కీలక ఆదేశాలు..**

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల నిర్వహణలో పాల్గొననున్న సిబ్బంది జాబితా తయారీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆదేశించారు. ప్రతి జిల్లాలో ఎన్నికల సిబ్బంది సంఖ్య ప్రాథమిక అంచనా కంటే 20 శాతం అదనంగా ఉండాలన్నారు. పోలీసు శాఖలో సిబ్బంది కొరత ఉన్న జిల్లాలు అదనపు సిబ్బందిని సమకూర్చుకునే

మిగతా 2లో

# ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట

## ధర్మాన కృష్ణ దాస్



2 లో

# మూలపేట పోర్టు రైల్వే ట్రాక్‌కు భూ సేకరణ

## రైతులు నష్టపోకుండా పరిహారం : జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్



(శ్రీకాకుళం,ఫిబ్రవరి,17( మేజర్ న్యూస్): రైతులు నష్టపోకుండా పరిహారం ఇస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ లతో కలిసి మూలపేట పోర్టు రైల్వే ట్రాక్ కు అవసరమైన భూ సేకరణ కు సంబంధించి కూర్మ నాదపురం, యామలపేట, పోతునా యుడుపేట, కోటపాడు, కాశీపురం, రాజపురం గ్రామాల ప్రజలతో భూములు ధరలపై ఆయన సమావేశం నిర్వహించారు. పోర్టు, రోడ్డులకు అవసరమైన భూ సేకరణ చేయడమైనదన్నారు. భూ సేకరణ చట్టం ప్రకారం ఎంత ఉంటుందో ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అంతకు మించి ఇస్తున్నట్లు తెలిపారు. రైతులకు నష్టం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ మాట్లాడుతూ ఆయా గ్రామాల నుండి ఎవరు వచ్చింది తెలుసుకొని ఆరు గ్రామాల నుండి 72 ఎకరాలు భూమి కావలసి

మిగతా 2లో

# రేపు విశాఖకు పవన్ కళ్యాణ్



(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ సోమవారం నుంచి రెండు రోజులుపాటు విశాఖలో పర్యటించనున్నారు. ఉత్తరాంధ్ర ముఖ్య నేతలతో కీలక సమావేశాలు నిర్వహిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. అనకాపల్లి ఎంపీ స్థానంలో నాగబాబు పోటీపై ఆయన స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. కాగా టీడీపీతో పొత్తులో భాగంగా భీమిలి, యలమంచిలి, చోడవరం, పెందుర్తి, గాజువాక అసెంబ్లీ స్థానాలను జనసేన ఆశిస్తున్నట్లు సమాచారం.

# ఎన్నికల కోడ్ వచ్చే లోపలే ప్రిపరేటరీ పనులు పూర్తి చేయాలి

## : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసే లోపలే పోలింగ్ కేంద్రాల ప్రిపరేటరీ పనులన్నీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఎన్నికల శిక్షణలు, నిర్వహణ కు సంబంధించిన కార్యక్రమాలకే సమయం సరిపోతుందని అన్నారు. ఎన్నికల సన్నద్ధత పై నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరం లో శనివారం సమావేశం నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ల మార్పు, భవనాల మార్పులు ఏమైనా ఉంటె ఈ నెలాఖరులోగా ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. మార్పులు ఉంటే సహేతుకమైన కారణాలను కూడా రాయాలన్నారు. ఈ విషయం లో రాజకీయ పక్షాల ప్రతినిధులతో కూడా చర్చించి ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రతిపాదనలు పంపా లన్నారు. పోలింగ్ స్టేషన్ల మార్పులనే చేయగలం తప్ప కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు వీలు కాదని స్పష్టం చేసారు. ఎన్నికలకు అవసరమగు మాన్ పవర్ , వాహనాల అవసరత, పోలింగ్ స్టేషన్లలో ఇంటర్నెట్ కనెక్షన్ తదితర అవసరాలను రిటర్నింగ్ అధికరులు ముందుగానే చూసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో కనీస అవసరాలను తనిఖీ చేయాలని, లేని యెడల వెంటనే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విద్యుత్ కనెక్షన్, లైట్లు, ఫ్యాన్ లు, రాంప్ లు, తాగు నీరు, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్లు అన్నీ గ్రౌండ్ ఫ్లోర్ లోనే తప్పక ఉండేలా చూడాలన్నారు. ఆర్.ఓలు చెక్ లిస్టు పెట్టుకొని అవసరమగు ఏర్పట్లన్నిటినీ ముందే చూసుకోవలన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా సవరణ కోసం వచ్చిన ఫారాల డిస్పోజల్ 6,8 పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంకను డిస్పోజ్ చేయవలసిన ఫారాలు 2 వేల వరకు ఉన్నాయని, దరఖాస్తు అందిన వారం లోగానే డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో జే.సి కార్తీక్, డి.ఆర్.ఓ

# అవగాహనతోనే రహదారి భద్రత సాధ్యం

### - జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి
### - రింగ్ రోడ్డు నుండి నెహ్రూచౌక్ వరకు ర్యాలీ



**అనకాపల్లి, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** అందరిలో అవగాహన కలిగించడం మూలంగానే పటిష్టమైన రహదారి భద్రత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి చెప్పారు. 35వ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా శనివారం స్థానిక రింగ్ రోడ్డు జంక్షన్ నుండి నెహ్రూ చౌక్ వరకు పోలీసు, రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా ర్యాలీకి కలెక్టరు, ఎస్.పి. ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నిర్మాణం, సాధికారిత, అవగాహన (ఇంజనీరింగ్, ఎన్ పవర్ మెంట్, ఎడ్యుకేషన్) అనుసరించి నట్లయితే ఎటువంటి ప్రమాదాలు సంభవించవన్నారు. రోడ్లు, ట్రాఫిక్ లైట్లు, చిహ్నాలు మొదలైనవి పాడైనట్లయితే వెంటనే తగిన

మిగతా 2లో

సూర్య



# మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి)

డి అడిక్షన్ సెంటర్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మద్యానికి బానిస అయినవారికి, ఆ అలవాటును మాన్పించడానికి శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. వీటిపై నియంత్రణ పక్కాగా ఉండాలని, విద్యా సంస్థలలో అధిక సంఖ్యలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విద్యా శాఖ కీలక పాత్ర పోషించి యువత చెడు మార్గాలు పట్టకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా ఎక్కువ మంది కార్మికులు పనిచేసే ప్రదేశాల్లో, గుర్తించిన హాట్ స్పాట్ ప్రదేశాల్లో గంజాయి వంటి మాదక ద్రవ్యాల రవాణా పై నిఘా ఉండాలని, మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణా తదితర ఏ రూపంలో ఉన్న తీవ్రమైన నేరంగా పరిగణించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం, నిఘా ఉందనే విషయం ప్రతి ఒక్కరికీ తెలియాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. చెక్ పోస్టుల వద్ద పటిష్టమైన నిఘా ఉండాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రాధిక మాట్లాడుతూ జిల్లాలో ఒడిశా సరిహద్దుగా 112 కి.మి. ఉందని 52 రహదారుల ద్వారా రాకపోకలు జరుగుతున్నాయని అరు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, ఇవి కాకుండా నిరంతరం పెట్రోలింగ్ టీములు తిరుగుతాయని చెప్పారు. గడిచిన ఆరు నెలల్లో 110 కిలోల గంజాయి అక్రమ రవాణా అడ్డుకుని 14 మందిని వేర్వేరు కేసుల్లో పట్టుకున్నామని చెప్పారు. ప్రతి కళాశాలలో మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీలు పటిష్టంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోని ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వచ్చే వలస కార్మికులు గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలను ఫ్యాక్టరీల్లోకి అక్రమంగా తరలించుట, సేవించడం వంటివి జరగకుండా యజమానులు తప్పక తనిఖీ చేసేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ట్రామాడాల్ టాబ్లెట్స్ లేదా ఇంజెక్షన్ల వాడకాన్ని డ్రగ్ కంట్రోల్ అధికారులు తరచూ పర్యవేక్షించాలని, వాటి వినియోగంలో వైద్యుల ప్రిస్క్రిప్షన్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని అన్నారు. రవాణా వ్యవస్థ పై నిఘా ఉందని, జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్నీ శాఖల సహకారంతో అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎవరైనా మాదకద్రవ్యాలను రవాణా చేసినా, కల్గి ఉన్న: సేవించినా చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, అడిషనల్ ఎస్పీ ప్రేమ కాజల్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, డిఎంహెచ్ఓ బి.మీనాక్షి, జెడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు, గారు ఆర్.డి.ఓ. సిహెచ్.రంగయ్య, అటవీ శాఖ, డ్రగ్ కంట్రోల్, విద్యాశాఖ, పోలీస్ ఇన్స్పెక్టర్లు, రవాణా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లపై వేగం పెంచిన ఈసీ

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలపై వెంటనే రిపోర్టు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పోలింగేతర విధులకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు ఈ నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉండే ప్రతి ఉద్యోగికీ పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ నెలాఖరులోగా సమస్యాత్మక ప్రాంతాల నివేదిక అందించాలని అన్ని జిల్లాల ఎస్పీలను సీఈవో మీనా ఆదేశించారు. అన్ని జిల్లాల సరిహద్దుల వద్ద చెక్ పోస్టుల విషయంలో ఆయా జిల్లాల ఎస్పీలు సమన్వయం చేసుకుని సాధ్యమైనంత ఎక్కువ రూట్లలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మేజర్ రూట్లతో పాటూ మైనర్ రూట్లలోనూ నిరంతరం పర్యవేక్షణ ఉండేలా మొబైల్ స్క్వాడ్ లు, స్టాటిక్ స్క్వాడ్?లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వచ్చే ఎన్నికల్లో అక్రమ మద్యం, నగదు అరికట్టేలా పక్కాగా ప్రణాళికలు రూపొందించాలని సీఈవో మీనా సూచించారు.

# మూలపేట పోర్టు రైల్వే ట్రాక్‌కు భూ సేకరణలి

(మొదటి పేజీ తరువాయి)

ఉందని చెప్పారు. పంటల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి పరిశీలించినట్లు వివరించారు. రైతులు నష్టపోకుండా న్యాయం చేస్తామని చెప్పారు. పొలాలకు వెళ్లేందుకు దారి ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్డు రైలు ట్రాక్ అనుసంధానంగా ఉండే విధంగా భూ సేకరణ చేస్తున్నట్లు చెప్పారు. ముంపు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నారు. టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ అవసరమైన భూమి సేకరించి మారిటైం బోర్డుకు అప్పగించాల్సి ఉంటుందన్నారు. భూముల ధరలపై ఇప్పటికే మూడు సార్లు చర్చించినట్లు వివరించారు. పోతునాయుడుపేట సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు. కొంచెం కొంచెం మిగిలిన భూములను తీసుకోవాలని కోరారు. కోటపాడు, యామలపేట, పోతునాయుడుపేట, తదితర గ్రామాల నుండి మాట్లాడుతూ రైతులు నష్ట పోకుండా చూడాలని కోరారు. పొలాలు ముంపునకు గురి కాకుండా చూడాలని చెప్పగా యామలపేట సర్పంచ్ రవి కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లోకి నీరుపోకుండా ప్రొటెక్షన్ ఏర్పాటు చేయాలని చెప్పగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఏ విధమైన నష్టం లేకుండా చేస్తామన్నారు. మరో సారి చర్చించాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, జి. సెక్షన్ సూపరింటెండెంట్ జి.ఎల్ఇ శ్రీనివాసరావు, సంతబొమ్మాళి తహసీల్దార్ జి. సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే రహదారి భద్రత సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

మరమ్మత్తులు చేయడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించడం, వాహనదారులు, చోదకులు, ప్రయాణికులు, బాటసారులకు ఎప్పటికప్పుడు క్షుణ్ణమైన అవగాహన కలిగించాలన్నారు. జిల్లా అవగాహనా సదస్సులు, తనిఖీలు విస్తృతంగా చేయడం మూలంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని చెప్పారు. ప్రమాదాలను తగ్గించేందుకు కృషి చేస్తున్న పోలీసు, రవాణా అధికారులు, సామాజిక కార్యకర్తలను ఆయన అభినందించారు. పోలీసు సూపిరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రమాదాలకు అవకాశం వున్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి డ్రైవర్లను అప్రమత్తడం చేయడం, జరిమానాలు, అవగాహనా సదస్సులను నిర్వహించడం వలన ప్రమాదాల సంఖ్య, స్థాయి తగ్గిందని తెలిపారు. పాఠశాలలలు, కళాశాలలో విద్యార్ధులకు, ఆటో, బస్సు, లారీ డ్రైవర్లకు అవగాహన కలిగించడం, గత అనుభవాలను పరిగణనలోనికి తీసుకుని తగిన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. నిపుణులు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు రూపొందించడం, అధికారులు వాటిని అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా మద్యంపానం చేసి, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించక పోవడం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయని చెప్పారు. కూడళ్లను దాటుతున్నప్పుడు పెద్దగా హారన్ మ్రోగించరాదన్నారు. బాటసారులు రోడ్డు దాటే సమయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. జిల్లా కలెక్టరు జెండా వూపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డి.ఎస్.పి. సుబ్బరాజు, జిల్లా రవాణా అధికారి ప్రకాశరావు, డివియమ్ సి సభ్యుడు అప్పారావు, ఆటో డ్రైవర్లు, వాలంటీర్లు, పోలీసు, రవాణా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర పార్టీలో చేరిన నారాయణస్వామి



**అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ నుంచి ఆవాల నారాయణస్వామి అక్కయ్యపాలెం లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉత్తరాంధ్ర పార్టీ లో చేరినారు. వారిని ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె .అది బాబు ఆహ్వానించినారు. గత 30 సంవత్సరాలు నుంచి తెలుగు దేశం పార్టీ లో అనేక పదవులు చేసిన ఆవాల నారాయణ స్వామి ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ ఆశయాలకు మరియు ఆలోచనలకు ముఖ్యంగా బహుజన రాజ్యఅధికారం కోసం మరియు ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం పని చేస్తున్న ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ లో చేరిన సందర్భం లో వారికీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుని పదవి ఇచ్చి గౌరవిచడం జరిగింది – ఈ సమావేశం లో శ్రీకాకుళం సమన్వయకర్త మెట్ట మాధవి మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్‌కు ఇంకొక్క అవకాశమిస్తే



(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే కడుబండి మార్చేశారని ఆరోపించారు. కరోనా సమయంలో స్థానిక పరిశ్రమల యాజమాన్యాలు నుంచి ఎమ్మెల్యే కడుబండి భారీగా కలెక్షన్లు చేశారని ఆరోపించారు. అవినీతి సామ్రాట్ జగన్కు తానేమీ తక్కువ కాదన్న రీతిలో ఎమ్మెల్యే కడు బండి అవినీతి డబ్బు యాభై కోట్లతో ప్యాలెస్ నిర్మిం చుకుంటున్నారని లోకేష్ తీవ్రస్థాయిలో విరుచు కుపడ్డారు. రాబోయే రెండు నెలల్లో జగన్తో రాష్ట్ర ప్రజలు ఫుట్ బాల్ ఆడుకోబోతున్నా రన్నారు. "అరగంట అంబటి చాలా బాధపడుతున్నారు.. రాష్ట్ర సింహాసనంపై శునకం కూర్చుంది. అంబటి గుర్తు పెట్టుకో" అంటూ కామెంట్ చేశారు. వైసీపీకి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు కరువయ్యారన్నారు. ప్రజల కన్నీళ్లు చూసిన చంద్రబాబు సూపర్ సిక్స్ పంకాలు పెట్టబోతున్నారని తెలిపారు. ఈ సూపర్ 6 మేనిఫెస్టో చూసిన జగన్ వెన్నులో చలి పుడుతోందని వ్యాఖ్యానించారు. క్రికెటర్ వైసీపీలోకి వస్తే ఎంతిస్తావని అతడిని అడిగారని ఆరోపించారు. జగన్కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఎమ్మెల్యేలను మార్చుతు న్నారని ఎద్దేవా చేశారు. ఈ మార్పులు ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యర్థుల విషయంలో మాత్రమే జరిగాయన్నారు. జగన్ పాలనలో ముమ్మాటికీ జరిగింది సామాజిక అన్యాయమే నన్నారు. బీసీలు అంటే జగన్కు చిన్నచూపు అని ఆ పార్టీ ఎమ్మెల్యేలే అంటున్నారని లోకేశ్ అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రావాల్సిన 10 శాతం రిజర్వేషనన్ను కూడా ఇవ్వలేదన్నారు. ఎర్ర బుక్ చూసి కూడా జగన్ వణికిపోతున్నారన్నారు. ఆయన కటింగ్.. ఫిటింగ్ మాస్టర్. పచ్చ బటన్ నొక్కి రూ.10 వేసి.. ఎర్ర బటన్ నొక్కి రూ.100 లాగుతున్నారు. త్వరలో గాలిపై కూడా పన్ను వేస్తారేమో. వంద సంక్షేమ కార్యక్రమాలు కట్ చేసిన ఏకైక సీఎం జగన్ అని లోకేశ్ మండిపడ్డారు.

# రుషికొండని మింగిన అనకొండ జగన్



(సూర్య ప్రతినిధి–విశాఖపట్నం)

విశాఖపట్నానికి తీర ప్రాంతం నుంచి రక్షణగోడలా నిలిచిన రుషికొండ, జగన్ అనే అవినీతి అనకొండ మింగేసిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. 9 నగరాల్లో 9 ప్యాలెస్లు ఉన్న పెత్తందారుడు జగన్ ప్రజాధనం 500 కోట్లతో రుషికొండకు గుండు కొట్టి కట్టిన మరో ప్యాలెస్ చూడండంటూ.. ఆ కట్టడాన్ని చూపిస్తూ నారా లోకేష్ సెల్ఫీ తీసుకున్నారు. అవినీతి అనకొండా! నువ్వు మింగిన కొండలు, వేల కోట్లు కక్కిస్తామంటూ ఆయన ఈ సందర్భంగా స్పష్టంచేశారు.

# చోడవరం టిడిపి, జనసేన ఆశావాహులులో పెరుగుతున్న టెన్షన్



**రావికమతం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల రణరంగం కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ టిడిపి, జనసేన పార్టీల పొత్తు కారణంగా సీట్లు పంపకం కొలిక్కి రాలేదు. ఫలితంగా చోడవరం నియోజకవర్గంలో టిడిపి ఆశావాహులు మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త బత్తుల తాతయ్య బాబు, జనసేన పార్టీ ఆశావాహులు పీవీఎస్ ఎన్ రాజు కు రోజు రోజుకు టెన్షన్ పెరిగిపోతుంది. పొత్తులో సీట్లు కేటాయింపు కొలిక్కి వచ్చిన తర్వాత అభ్యర్థి ఎంపికపై అధిష్టానం కసరత్తు చేసి తుది ప్రకటన వెలువడే సమయానికి పుణ్యకాలం దగ్గర పడిపోతుందని ఆశావాహులలో టెన్షన్ వేడెక్కుతున్నప్పటికీ ముగ్గురు పైకి గంభీరంగానే ఉన్నారు . పొత్తు ధర్మం అనుసరించి సీటు ఎవరికి ఇచ్చిన కలిసి పని చేస్తామని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. ఈ మిత్ర ధర్మం దిగువ స్థాయి కార్యకర్తలలో ఏ మేరకు ఉంటుం దన్న ప్రశ్న వెంటాడుతున్నప్పటికీ బయటకి గంభీరంగానే ఉంటున్నారని వీరి ముగ్గురికి సన్నిహితంగా ఉండే కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు. మరొకవైపు అధికార పార్టీ అభ్యర్థిగా ధర్మశ్రీ ఎంపిక దాదాపు ఖాయం కావడంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ధర్మశ్రీ స్పీడుకు అనుగుణంగా ప్రచార అస్త్రాలు ఎవరికి వారే సిద్ధం చేసుకుంటున్నారని తెలుస్తుంది.

# పోసో యాక్ట్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

## : జిల్లా జడ్జ్ శ్రీవిద్య




**అనకాపల్లి, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** మహిళలు పోసో యాక్టను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జడ్జ్ శ్రీవిద్య సూచించారు. మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో కోర్టు కాంప్లెక్స్ లోని శనివారం మహిళలకు పోసో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలామంది చట్టాలను ఉపయోగించుకోవడంలో నిర్లిప్తత గా వ్యవహరిస్తున్నారు అన్నారు. ప్రభుత్వాలు మహిళా రక్షణకై అనేక చట్టాలను ప్రవేశ పెట్టాయన్నారు. 200 మంది మహిళలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సీనియర్ సివిల్ జడ్జ్ గంగరాజు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రదీపా, రెండో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ విజయలక్ష్మి, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ప్రెసిడెంట్ సాయి, ఎంఎల్ఎస్సి ప్రతినిధి సత్యనారాయణ లక్ష్మణ్, సెక్రటరీ సూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందించాలి

వినతిపత్రం అందిస్తున్న పినిశెట్టి సింహాచలం నాయుడు



**ఆనందపురం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** మండలంలో ఎండిఓ ఆఫీస్ పరిధిలోగల కమ్యూనిటీ హాల్ లో జరిగిన హౌసింగ్ రివ్యూ మీటింగ్ లో కణమం గ్రామానికి చెందిన, సర్వే నెంబరు 50లో గతంలో ఏపీ ఐ సి కి సుమారు 157.77 ఎకరాలు సేకరించి రైతులకు ఇవ్వవలసిన నష్ట పరిహారముసుమారు 23 కోట్లు కాగా 13 కోట్ల మాత్రమే రైతులు అందజేశారు మిగిలిన 60 మంది రైతులకు, సుమారు పది కోట్లు మేరా నష్టపరహారం అందించాలని పినిశెట్టి సింహాచలం నాయుడు, స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ కి జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కి వివరించి వినతి పత్రం అందజేశారు.

# ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట

## ధర్మాన కృష్ణ దాస్

**నరసన్నపేట, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని సామాజిక 100 పడకల ఆసుపత్రిని శనివారం ప్రారంభించిన మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని, వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి రావడంతో రోగులకు అదనపు సౌకర్యం కలుగుతుందని దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. నరసన్నపేట పట్టణంలో రూ. 12 కోట్లుతో నూతనంగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రి ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య,పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు, సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, పోలాకి ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు మండలం పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి, మండలం యఉవజన విభాగం అధ్యక్షులు పాగోటి గోవిందరావు, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, అటవీ శాఖ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, డైరెక్టర్ సదాశివుని క్రిష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు పోట్నూరు సాయిప్రసాద్, యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు రౌతు శంకరరావు, జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు, మండల విప్ వైశ్యరాజు కేశవరాజు, వాన గోవిందరావు, తోపాటు సర్పంచులు ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల ప్రక్రియ వేగవంతం చేయండి

## : జిల్లా జాయింట్ కలెక్టర్ అశోక్

**ఆనందపురం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** జగనన్న సొంత ఇంటి కలలో భాగంగా ప్రతి ఒక్క లబ్ధిదారులకి పేదలందరికీ సొంత ఇంటి కల నెరవేరే విధంగా ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన సొంతింటి కల ఇంటి పనులను సకాలంలో పూర్తి చేసి అలాగే పెండింగ్లో ఉన్న స్థలాల ప్రక్రియ వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ అశోక్ మయూర్ తెలిపారు. సోమవారం ఆనందపురం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హౌసింగ్ రివ్యూ కార్యక్రమంలో భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు, జెసి అశోక్ మయూర్ ముఖ్య అతిథులుగా పాల్గొని నాలుగు మండలాల సంబంధిత అధికారుల సమక్షంలో రివ్యూ కార్యక్రమం నిర్వహించి రెవెన్యూ పరిధిలో గల సమస్యలను తెలుసుకొని ముందుకు అడుగులు వేయాలి అన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం మీద ఎప్పటి వరకు 31 లక్షలు గిల్లులు మంజూరు చేసామని రాష్ట్రచరిత్రలో ఇన్ని ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని స్థలాలు లేకపోతే దానికి అనుగుణంగా చేసి వాళ్ళ కలను నెరవేర్చే బాధ్యత ప్రభుత్వంపై ఉందని శాసనసభ్యులు తెలిపారు. అలాగే శాసనసభ్యులు దృష్టికి చిర్లపాలెం బోని ముచ్చర్ల రైతులు కూడా పట్టాదారు



పుస్తకాలు మంజూరు చేయలేదని తెలిపారు, అలాగే ఆనందపురం రైతు బజార్ విషయంపై కోన శ్రీను సమస్య పై జెసిపివివరించారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఆర్డిఓ భాస్కర్ రెడ్డి ఆనందపురం ఎమ్మార్వో హేమంత్ కుమార్ భీమిలి పద్నాభం చిన్న కదలి తాసిల్దారులు అధికారులు మూడు మండలాల ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు పాల్గొన్నారు.

# బిఎల్‌ఓలు నిబద్ధతతో పనిచేయాలి

- శిక్షణతో అవగాహన పెంపొందించుకోవాలి
- తప్పులు దొర్లితే బాధ్యులపై చర్యలు తప్పవు
- ఏజాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** ఓటర్ల నమోదు ప్రక్రియలో నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ బిఎల్ఓలు ( బూత్ లెవెల్ ఆఫీసర్స్ ), సూపర్ వైజర్లను ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా 2024(ఎస్.ఎస్.ఆర్)లో భాగంగా గత నెల 22న తుది జాబితా ప్రచురణ అయిందని తెలిపారు. ఆ జాబితా తదుపరి నమోదు అవుతున్న ఫారం - 6,7,8 లను బిఎల్ఓలు ఎప్పటి కప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. శనివారం ఉదయం ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో బిఎల్ఓ ల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా బిఎల్ఓలు, సూపర్ వైజర్లు పనిచేయాలని చెప్పారు. డెత్ కేసులు, డూప్లికేట్ ఓటర్లు వంటివి ఉన్నట్లయితే అటువంటి గృహాలను స్వయంగా సందర్శించి, ఖచ్చితమైన సమాచారంతో వాటిని పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ తేల్చిచెప్పారు. ఇందులో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, ఒత్తిడిలకు గురికాకుండా పారదర్శకంగా పనిచేయాలని స్పష్టం చేశారు. అయినప్పటికీ



తప్పులు దొర్లితే సంబంధిత బిఎల్ఓలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మీరు చేసే పనుల్లో మరలా తప్పులు జరగకుండా ఉండేందుకే ఈ శిక్షణ కార్యక్రమమని, కావున దీనిపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకొని, సందేహాలను నివృత్తి చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.మోహన్ కుమార్, బిఎల్ఓలు, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# 60 అడుగుల భారీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ



**అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం హైవేలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్,పార్టీ మండల అద్యక్షులు బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 60అడుగుల భారీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉత్తరాం ధ్ర రీజనల్ కో–ఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి రాష్ట్ర మంత్రి వర్యులు గుడివాడ అమర్నాద్, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు నగర మేయర్ శ్రీమతి హరివెంకట కుమారి, డిప్యూటీ మేయర్ కట్టు మూరు సతీష్, ఎమ్మెల్సీ శ్రీమతి వరదు కల్యాణి పాల్గొని భారీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, రాష్ట్ర, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల అద్యక్షులు సభ్యులు, డైరెక్టర్లు, మండల ఇన్చార్జులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వాలంటీర్ల సేవలు అమోఘం

## - ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



**రావికమతం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల చేరువకు తీసుకెళ్లడంతో పాటు వృద్ధులకు, దివ్యాంగులకు అందిస్తున్న సేవలు అమోఘమని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కొనియాడారు. మండలంలో కొత్తకోట లో శనివారం రాత్రి నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొన్న మాట్లాడుతూ నామమాత్రపు వేతనాలకు వాలంటీర్లు అందిస్తున్న సేవ మరువలేన వన్నారు. ప్రభుత్వ సేవలు నూరు శాతం ప్రజల చెంతకు వెళ్లడానికి వాలంటీర్లు శ్రమకు మించి పని చేస్తున్నారన్నారు. గ్రామ వాలంటీర్లును ఆదర్శంగా ప్రతి ఒక్క రు తీసుకొని సేవ మార్గంలో నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొన లావరాజు, సత్యదేవ, పందల దేవా తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



**మక్కువ, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో ఆయా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ టి జగన్ మోహనరావు అన్నారు. మండలంలోని వెంకటబైరిపురం, కాశీపట్నం, వెల్నెస్ కేంద్రాలను శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రోగుల ఆరోగ్య తనిఖీ రికార్డులు పరిశీలించి, ప్రతీ రోజు ఎంతమంది ఏ విధమైన ఆరోగ్య సమస్యలతో వస్తున్నారు? వారికి అందజేస్తున్న చికిత్స వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు నిర్దేశించిన రికార్డులు, రిజిస్టర్స్ తనిఖీ చేసి వివరాలు పూర్తి స్థాయిలో, పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యం ఏ మేరకు కుదుటపడుతుందో పర్యవేక్షించాలన్నారు. జ్వరాలు గుర్తిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు జరపాలన్నారు. కేంద్రంలో మందులు, వైద్య పరీక్షలు, పరికరాలు తనిఖీ చేశారు. డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రజలకు అన్ని రకాల సాధారణ రోగాలకు చికిత్స అందుబాటులో ఉంచే లక్ష్యంగా ప్రతీ గ్రామ సచివాలయం పరిధిలో ప్రభుత్వం హెల్త్ వెల్నెస్ కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఇందులో 105 రకాల మందులు, 14 రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. వెల్నెస్ కేంద్రాల సేవలు మరింత పటిష్టం చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపడుతుందన్నారు. కాశీపట్నంలోగల కెజిబివి హాస్టల్ను కూడా సందర్శించి విద్యార్థుల ఆరోగ్య వివరాల రికార్డులు, సిక్ రిజిస్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల్లో ఎవరికైనా జ్వరాలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక చికిత్స నిమిత్తం అక్కడ ఉంచిన మందులను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిశీలన చేసి,పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయనాగదుర్గ, వెల్నెస్ కేంద్రాల సిహెచ్ఓలు విజయకుమార్, శోభిత, భారతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోలగట్ల అక్రమాల పై సీబీసిఐడి విచారణ చేయాలి

## -వైసిపి నాయకులు పిల్లా విజయ్ కుమార్, అవనాపు విజయ్



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** విజయనగరంలో స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల అవినీతి, అక్రమాల పై సీబీసిఐడి విచారణ జరిపించాలని వైసిపి నాయకులు పిల్లా విజయ్ కుమార్, అవనాపు విజయ్ తెలిపారు. శనివారం అవనాపు విజయ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అవినీతి దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని, ఆయన, ఆయన కుటుంబ సభ్యులు చేసిన అవినీతి, అక్రమాలకు నిరసనగా వైసీపీకి రాజీనామా చేసి ఈనెల 19న టీడీపీలో చేరబోతున్న తెలిపారు. నగరంలోని వైసీపీకి రాజీనామా చేసిన ఆ పార్టీ నాయకులు అవనాపు విజయ్ నివాసంలో పిల్లా విజయ్ కుమార్, అవనాపు విజయ్ లు మాజీ కౌన్సిలర్లు, నగరంలోని వివిధ డివిజన్లలోని ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన నాయకులతో మీడియా సమావేశం నిర్వహించి ఈనెల 19వ తేదీన టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు సమక్షంలో టీడీపీలో పది వేల మందితో చేరబోతున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా పిల్లా విజయకుమార్, అవనాపు విజయ్ లు మాట్లాడుతూ జగనన్న కాలనీల ఏర్పాటు చేసేందుకు స్థలం సేకరణలో కోట్లాదిరూపాయలు చేతులు మారాయన్నారు. నియోజకవర్గంలో ఎంఆర్వో, మున్సిపల్ కార్పొరేషన్ ఇలా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కోలగట్ల తన మనుషులు పెట్టుకొని తీవ్రస్థాయిలో దోచుకుతింటున్నారని, అడిగితే బెదిరిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. గుంకలాం, సారిపల్లి, కొండకరకాం వంటి జగనన్న ఇళ్ల కాలనీల కోసం సేకరించిన స్థలం కొనుగోలులోనూ, ఆఖరికి ఆ ఇళ్ల నిర్మాణాల్లో కోలగట్ల కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని, అధికారులు సిబిసిఐడి విచారణకు ఆదేశిస్తే దీనికి సంబంధించిన ఆధారాలు అందజేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. మరోవైపు ఈనెల 19న టీడీపీ తీర్థం పుచ్చుకోనున్న అవనాపు, విజయ్, పిల్లా విజయ్ కుమార్ లను జనసేన సీనియర్ నాయకుడు గురాన అయ్యలు కలసి అభినందించారు. టీడీపీ-జనసేన కూటమి అధికారంలోకి రావడానికి కలసి పని చేస్తామని గురాన అయ్యలుఈ సందర్భంగా తెలిపారు.

# ప్రభుత్వానికి వాలంటీర్లే బలం

## - లోకేష్ వి పసలేని ఆరోపణలు
## - వాలంటీర్ల అభినందన సభలో ఎమ్మెల్యే ఘాటు వ్యాఖ్యలు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** సేవా భావంతో పనిచేసే గ్రామ వాలంటీర్లే వైసిపి ప్రభుత్వానికి అండ దండా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమం పూసపాటిరేగలో మాట్లాడానికి సంబంధించిన వాలంటీర్ల పురస్కార కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాల్లో ఉన్న ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందించిన ఘనత వాలంటీర్లకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా కరోనా వంటే విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు అందించిన సేవలు మరువలేనివి అన్నారు. ఈ సందర్భంగా తెదేపా పార్టీపై తీవ్రస్థాయిలో ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. అధికారంలోకి రాకముందు 70 సెంట్లు ఉండేదని, మామ ఎన్టీఆర్ నువ్వు వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబుకు వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని పొట్టి పారేశారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన కిలో రెండు రూపాయల బియ్యం పథకం తప్ప ఒక్క సంక్షేమ పథకం అయినా చంద్రబాబు అమలు చేశారా అని ప్రశ్నించారు. రాజకీయంలో ఓనమాలు కూడా తెలియని లోకేష్ ప్రజల ద్వారా ఎన్నిక కాకుండా దొడ్డి దారిన ఎమ్మెల్సీ పదవి ద్వారా పంచాయతీరాజ్ మినిస్టర్ చేసినప్పటికీ కనీస అవగాహన లేని లోకేష్ మాటల్లో పసలేదన్నారు. చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా తిరిగి అధికారంలోకి వచ్చేది జగన్ ప్రభుత్వం అని అన్నారు. అనంతరం వాలంటీర్లకు సేవా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురేష్ బాబు, వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, జడ్పిటిసి సీతాలక్ష్మి, జేసీఎస్ మండల కేంద్రంగా ఉన్నారు మహంతి శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, వైస్ ఎంపీపీ చంటి రాజు, నాయకులు పుప్పాల లక్ష్మీనారాయణ, త్రినాధరావు, ఎంపీడీవో రాధిక, తాసిల్దార్ ప్రవల్లిక, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో పాతపట్నం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**పాతపట్నం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా లోనే కాకుండా రాష్ట్రంలో కూడా అత్యంత వెనుకబడిన పాతపట్నం నియోజకవర్గం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన నాయకత్వంలో పాతపట్నం అభివృద్ధి చేశామని, పేదల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శనివారం పాతపట్నంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జగనన్న సహకారంతోనే పాతపట్నంను కొత్తపట్నంగా తయారు చేశామన్నారు. గిరిజన ప్రాంతం అత్యధికంగా ఉన్న పాతపట్నం నియోజకవర్గంలో ఎత్తైన గిరి శిఖర గ్రామాలకు సైతం రహదారులు నిర్మించుకున్నామని ఆమె తెలియజేశారు. అలాగే ఎన్నో దశాబ్దాలుగా కష్టాల్లో కోల్పోయిన కాగువాడ కొరసవాడ ప్రజలకు సంబంధించి వంతెన నిర్మాణం చేపట్టి వారి కష్టాలకు తెరదించామన్నారు. నియోజకవర్గంలో ఎత్తైన మారుమూలకొండ ప్రాంతాలైన చందనగిరి లాంటి ప్రదేశాలకు సైతం రహదారులు నిర్మాణం కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టడానికి జగనన్న అందించిన సహాయానికి రుణపడి ఉంటాను అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోనే చెప్పుకోదగ్గ ఒక గొప్ప ప్రాజెక్ట్ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును నియోజకవర్గంలో నిర్మించడం, గిరిజనులు అధికంగా ఉన్న పాతపట్నం నియోజకవర్గం లోని కొన్ని ఎత్తైన గిరి శిఖర గ్రామాలకు రేషన్ సరుకులు సైతం అందించలేక గత పాలకులు చేతికి నలిగి పోయారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సహకారంతో వాళ్ళ ఇళ్ల వద్దకే చిన్న వ్యాను ద్వారా సరుకులను పంపించి విజయం అయ్యామన్నారు. అదేవిధంగా వంశధార నిర్వాసితులకు గత ప్రభుత్వం అన్యాయం చేస్తే వచ్చిన నాలుగేళ్లలోనే జగన్మోహన్ రెడ్డి దృష్టిలోకి తీసుకెళ్లి 216 కోట్ల రూపాయల అదనపు పరిహారాన్ని అందజేయడానికి కృషి చేసి సఫలీకృతమయ్యారు అని తెలియజేశారు. అభివృద్ధి లేదని ప్రతిపక్షా లు కూసే కూతలకు సమాధానంగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఎమ్మెల్యే రెడ్డి శాంతి వివరించారు. 2004 పాఠశాలలను 46.38 కోట్లతో నడు నేడు ద్వారా బాగు చేశారు. మెలియా పుట్టి మండలంలోని చందనగిరి, హడ్డివాడ, కేరాసింగి తదితర గిరిశిఖర గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేశారు. 27 గ్రామాల ప్రజల కు ఉపయోగపడేలా కాగువాడ రోమదల గ్రామాలకు మహేందర్ అనే నదిపై సు మారు 7 కోట్ల ఖర్చుతో వంతెన నిర్మించారు. హిరమండలంలో 700 కోట్లతో వైయస్సార్ సుజల ధార ప్రాజెక్టు ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే పాతప ట్నం నియోజకవర్గం మంజూరు చేయించారు. వంశధార నిర్వాసితులకు అదనపు పరిహారంగా 20016 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయించారు. ఇదిలా ఉండగా పాతపట్నం నియోజకవర్గం లో ప్రభుత్వ పథకాలు కొన్ని వందల కోట్ల రూపాయలు ప్రజల ఖాతాలలో జమ అయ్యాయి అని తెలియజేశారు.

# జీవో 3 ప్రకారం డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలి




**అరకులోయ, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం షెడ్యూల్ ప్రాంతాల్లో జీవో నెం3 ప్రకారం 2024 డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో.సురేంద్ర, అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు. స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జీవో నెంబర్3 ప్రకారంగా డీఎస్సీ పోస్టుల్లో నియామకాలు చేపట్టక పోతుండడం వల్ల గిరిజనులు అన్యాయానికి గురవుతున్నారన్నారు. ఆదివాసీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను అమలు చేసి డీఎస్సీ పోస్టులు భర్తీ చేసినట్లయితే నూటికి నూరు శాతం పోస్టులు గిరిజనులకే దక్కుతుందని వారు తెలిపారు. అంతేకాకుండా ఈ జీవో అమలులో ఉన్నట్టయితే ఆదివాసుల కోసం ప్రత్యేక డీఎస్సీ కూడా ఉంటుందని, దీని ద్వారా నిరుద్యోగ సమస్య కొంతమేర పరిష్కారమయ్యేదని వారు చెప్పారు. జీవో నెంబర్ 3ను అమలు చేయకుండా 2024 డీఎస్సీలో ఆదివాసులకు దగా చేసి గిరిజనేతరులకు 99% పోస్టుల్లో అవకాశం కల్పిస్తుండదాన్ని తప్పుబడుతూ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ నోటిఫై చేసిన 506 పోస్టులలో ఆదివాసులకు అతి తక్కువ శాతం పోస్టులు మాత్రమే దక్కే అవకాశం ఉందని వారు చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని పాడేరు, రంపచోడవరంలలో నోటిఫై చేసిన మొత్తం పోస్టులలో ఆదివాసులకు దక్కేది కేవలం 9 శాతం పోస్టులు మాత్రమే అన్నారు. ఇదే తరహాలో ఏలూరు జిల్లా షెడ్యూల్ ప్రాంతాల్లో నోటిఫై చేసిన 280 పోస్టులలో గిరిజనులకు 12 శాతం పోస్టులు దక్కుతుండగా, గిరిజనేతరులకు మాత్రం 268 పోస్టులు దక్కుతున్నట్టు వారు తెలిపారు. మన్యం పార్వతీపురం జిల్లాలో ఆదివాసులకు పది పోస్టులకు మించి దక్కే అవకాశం లేదన్నారు. ఇంతవరకు ప్రకటించిన డీఎస్సీలో పాడేరు ఏజెన్సీలో పని చేస్తున్న 186 గిరిజన సి ఆర్ టి పోస్టులను మాయం చేస్తూ, ఆయా పోస్టులలో గిరిజనేతరులకు డీఎస్సీ ద్వారా నియమించి గిరిజనుల నోట్లో మట్టి కొట్టారని వారు తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ప్రభుత్వం పునరాలోచించి జీవో నెంబర్3ను పునరుద్ధరించి 2024 డీఎస్సీ పోస్టుల్లో అర్హులైన ఆదివాసులను నియమించి నిరుద్యోగ సమస్యను పారద్రోలి ఉపాధి అవకాశాలు కల్పించాలని కిల్లో.సురేంద్ర, పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు.

# కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ సేవలు అమోఘం



**అరకులోయ, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ సేవలు అమోఘమని ఆ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అరకులోయ ఎమ్మెల్యే చెట్టి.పాల్గుణ పేర్కొన్నారు. కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ బదిలీ అయిన సందర్భంగా ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు, కార్యక ర్తలు కలెక్టర్ ను కలిసి ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలు కప్పి శని వారం సత్కరించారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న ఆయన కు ఎమ్మెల్యే చెట్టి.పాల్గుణ అమరావతి ప్రతిమను బహుమతిగా అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి.పాల్గుణ మాట్లాడుతూ కలెక్టర్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జర్సింగ్. సూర్యనారాయణ, సల్లంగి. ఉమామహేశ్వరరావు, కె.సురేష్ కుమార్, ఓ.సా మ్యూల్, కిల్లో. రామకృష్ణ, కె. కోటిబాబు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే సంబంగి వెంకట చిన్నప్పలనాయుడు



**రామభద్రపురం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో నాయుడు వల స గ్రామపంచాయతీ పరిధిలో పాలవలసలో గ్రామంలో సుమారు నాలుగు లక్షల రూపాయలు సీసీ రోడ్డును ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా బొబ్బిలి ఎమ్మెల్యే చంపింగి వెంకట చిన్నప్పలనాయుడు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు అడిగిన కోరిక మేరకు సీసీ రోడ్డు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రతిపల్లిఅభివృద్ధి చెందిందని ప్రతి గ్రామానికి సిసి రోడ్లు డ్రైనేజీలు కాలువలు వంటి అభివృద్ధి కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన అన్నారు ప్రతి గ్రామంలో నాడు నేడు కింద స్కూల్లో ప్రైవేట్ స్కూల్ కంటే గవర్నమెంట్ స్కూల్లో అభివృద్ధి చేస్తున్నామని విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే ఈ ప్రభుత్వము ముఖ్య లక్షణం అని ఆయన అన్నారు ఇంత అభివృద్ధి చేస్తున్నా తెలుగుదేశం నాయకులు లేనిపోని అబద్ధాలు చెప్పుకుంటూన్నారు రాబోయే ఎన్నికలను ప్రజలు మోసం చేయ డానికి లేనిపోని వాగ్దానాలు చేస్తున్నారని ఆయన అయినా అన్నారు రామభ ద్రపురముమండలానికి ప్రీతి గ్రామానికి సిసి రోడ్లు తారు రోడ్లు మంచినీటి సౌక ర్యం కల్పించామని అయన్ తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి నడి మింటి సత్యం వైసిపి యువజన అధ్యక్షులుయకానాధ్ వైసీపి నాయకులు పాలవ శ్రీనివాసరావు దత్రాజ్ రామకృష్ణ వైసిపి కార్యకర్తలుఅదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాడు నేడు ప్రాధమిక పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నతమైన మార్పులు చేశారని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంక ట చిన అప్పలనాయుడు గారు తెలిపారు. మండలం లోని ముత్తయ్య వలస గ్రామంలో నాడు నేడు నిధులు సుమారు 20లక్షల రూపాయల వ్యయంతో నూత నంగా నిర్మించిన ప్రాధమిక పాఠశాల భవనాలు ప్రారంభించి పేద విద్యార్థులకు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీ, వేణుగో పాలనా యుడు, జడ్పీటీసీ సంకిలి శాంత కుమారి, సర్పంచ్ పిల్లా వసుంధర, మండల పార్టీ అధ్యక్షుడు అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ దామోదర్ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీవోల మానవహారం




**పాలకొండ, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** ఏపిజెఏసి పిలుపు మేరకు శనివారం డివిజన్ జెఏసి అద్వర్యంలో ఎన్జివో లు ఆర్టీసి కాంప్లెక్స్ దగ్గర మానవహారం చేపట్టారు. అంత కుముందు తహసీల్దార్ కార్యాలయం నుండి కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్జీఓ గౌరవ ఆధ్యక్షలు లిల్లీ పుష్ప నాదం మాట్లాడుతూ ఉద్యోగులు న్యాయమైన డిమాండులు అయినటువంటి ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని, డిఏ బకాయలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ వరహాలు, డివిజన్ కార్యదర్శి పైల ఈశ్వరరావు ఎన్జీవో గౌరిశ్వరరావు, ఎన్జీవో నాయకులు అనూస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు

### ఎమ్మెల్సీ సురేష్ బాబు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** మిమ్స్ ఉద్యోగులు, కార్మికుల న్యాయ మైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని డాక్టర్ ఎమ్మెల్సీ డాక్టర్ పి. సురేష్ బాబు స్పష్టం చేశారు.శనివారం సి ఐ టి యు ఆధ్వర్యంలో స్థానిక ఆర్ ఓ బి వద్ద మిమ్స్ ఉద్యోగులు, కార్మికులు గత 17 రోజులుగాసమస్యలు పరిష్కరిం చాలని చేస్తున్న నిరశనశిబిరాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ పి. సురేష్ బాబు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మిమ్స్ ఉద్యోగులు, కార్మికులుసి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సురేష్ ఆధ్వర్యంలో సమస్య ల వినతి పత్రం ఎమ్మెల్సీ కి అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ పి. సురేష్ బాబు మాట్లాడుతూ మిమ్స్ఉద్యోగులు, కార్మికులు డి ఎ బకాయిలు చెల్లిం చాలని, వేతన ఒప్పందం చేయాలని, సస్పెండ్ చేసిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ చేస్తున్న న్యాయమైన పోరాటానికి నా సంపూర్ణమైన మద్దతు ఉంటుందనితెలిపారు. అలాగే మిమ్స్ ఉద్యగుల పోరాటం ఇప్పటికే తెలుసుకు న్నానని, ఖచ్చితంగా మీ న్యాయ పోరాటంలో సమస్యలు పరిష్కారం జరిగి విజయ వంతం కావాలని కోరుకుంటున్నాని తెలిపారు.అంతే కాకుండా మిమ్స్ ఉద్యోగులు, కార్మికులు కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించి, హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఇలాంటి ఉద్యోగుల కు మిమ్స్ యాజమా న్యం 7డిఏలు బకాయిలు ఉంచడం, జనవరి నెల జీతం వెయ్యకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఇప్పటికైనా మిమ్స్ యాజమాన్యం మొండి వైఖరి విడి ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కాగా మీ తరఫున న్యాయం చేయడం కోసం నా వంతుగా కృషి చేస్తానని ఎమ్మె ల్సీ సురేష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ ట్రేడ్ యూ నియన్ నాయకులు ధవళ లక్ష్మణ రావు, సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు యు. ఎస్. రవి కుమార్, మిమ్స్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టి. వి.రమణ, జిల్లా కమిటీ సభ్యు లు కిల్లంపల్లి రామారావు, ఉద్యోగులు మిరప నారాయణ, కర్రోతు కాము నాయుడు, మహంతి నాగ భూషణం, మధు, మూ ర్తి, రాంబాబు, గౌరీ, వరలక్ష్మి, రామ కృష్ణ, బంగారు నాయుడు పాల్గొన్నారు.

# స్పెషల్ బ్రాంచ్ ఎస్సై విక్రం బదిలీ



**పార్వతీపురం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఎస్సై గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎస్సై విక్రమ్ నకు విజయనగరం పోలీస్ శిక్షణ కేంద్రములకు లా పేకలిటి గా బదిలీ అయింది. పోలీస్ శాఖ ఉత్తర్వులు మేరకు శనివారం ఉదయం పార్వతీపురం నుండి రిలీవ్ కావడంతో సహచర ఎస్సైలు సిబ్బంది ఆయనకు వీడ్కోలు పలుకుతూ సత్కరించారు. సందర్భంగా ఎస్సైలు సింహాచలం రాజు, దేవుడు బాబులు మాట్లాడుతూ విధి నిర్వహణలో నిష్పక్షపాత ద్వారానే ప్రదర్శిస్తూ ఉన్నత అధికారులు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు వన్నెతెచ్చిన విక్రమ్ అభినందనీయులని సర్వీసులో మరిన్ని ప్రశంసలు శాఖాపరమైన పదోన్నతులు పొందాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. పైన వెళ్తున్న విక్రమ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు సహాయ సహకారాలను అందిస్తూ వచ్చిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అరకు వైసీపీ పరిశీలకురాలిగా హైమావతి



**అరకులోయ, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెం బ్లీ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకురాలిగా మాజీ ఎమ్మెల్యే శోభా. హైమావతిదేవి నియమితులయ్యారు. శృంగవరపుకోట నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేసిన శోభా. హైమావతిదేవి అరకులోయ ఎస్ టి రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గంలో పూర్తిస్థాయి సత్సంబంధాలు కలిగి ఉన్న నేపథ్యంలో ఆమెను పరిశీలకు రాలిగా నియమిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉత్త ర్వులు జారీ చేసింది. ఈ నియోజకవర్గంలో ఆమెను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకురాలిగా నియమించిన పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి గెలుపునకు ఆమె సేవలను వినియోగించుకునేందుకు నిర్ణయించింది. తెలుగుదే శం పార్టీ టికెట్ తో ఎన్నికల్లో పోటీ చేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన ఆమె టిడిపిలో చురుగ్గా వ్యవహరించారు. ఆమె అప్పట్లో పార్టీ పదవులలో కూడా కొనసాగి టిడిపి బలోపేతానికి తీవ్రంగా కృషి చేశారు. అయితే రాజకీయరంగం లో చోటు చేసుకున్న పెనుమార్పుల కారణంగా అప్పటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆమె తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆనాటి నుంచి వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న శోభా. హైమావతిదేవి సేవలను గుర్తించిన అధిష్టానం కీలక బాధ్యతలను అప్పగించింది. గత ఎమ్మెల్యేల గెలుపుకు ఆమె రేయింబవళ్ళు శ్రమించారు. శోభా.హైమావతిదేవి నియామకంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. విశాఖ మహానగరంలోని ఆమె నివాస గృహంలో ఆమెను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాంగి.చిన్నారావు, గుడివాడ. ప్రకాశరావు, గొల్లూరి.ప్రసాద్, సోబోయి.ధర్మనాయుడు స్వయంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు ఆమెకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ మొష్య. రంజిత్ కుమార్, పలువురు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా శుభాకాంక్షలు తెలిపారు.

## గెలుపే లక్ష్యంగా మనమంతా పని చేయాలి



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్:** రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశా నుసారం కోటబొమ్మాళి మండలం హరిశ్చంద్రపురం గ్రామ పంచా యతీలో టీడీపీ మండల అధ్యక్షు లు బోయిన రమేష్ అధ్యక్షతన తెదేపా నేతలతో, కార్యకర్తలుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతేకాకుండా గ్రామంలో టీడీపీ మ్యానిఫెస్టోలో భాగమైన సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రతి ఇంటింటికి వెళ్లి వివరించారు. అందుకోసం రాబోయే ఎన్నికలలో తెదేపా ప్రభుత్వం గెలుపే లక్ష్యంగా మనమంతా కంకణం కట్టుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ వెలమల విజయలక్ష్మి తో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


**తహసీల్దార్ వారి కార్యాలయం**
**గాజువాక**

యుఎల్‌సి -ఎన్‌ఓసి 20200-2018

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ సిగిరెడ్డి శాంతాకుమారి భర్త: ఎస్.లక్ష్మణరావు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (ఎన్‌ఓసి) నిరంభ్యతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసిందిగా కోరియున్నారు

| గ్రామము | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
| --- | --- | --- | --- |
| తుంగ్లాం | 196 పి | 71-2డి2బి | 212 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగాతెలియజేయవలసిందిగా కోరడమైనది

తహసీల్దార్, గాజువాక

**తహసీల్దార్ వారి కార్యాలయం**
**గాజువాక**

యుఎల్‌సి -ఎన్‌ఓసి 20201-2018

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ చింతల ఈశ్వరరావు తండ్రి; రామస్వామి (లేటు) క్రింద పట్టికలో తెలిపిన భూమికి (ఎన్‌ఓసి) నిరంభ్యతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసిందిగా కోరియున్నారు

| గ్రామము | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
| --- | --- | --- | --- |
| తుంగ్లాం | 196 పి | 71-2డి2బి | 183 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగాతెలియజేయవలసిందిగా కోరడమైనది

తహసీల్దార్, గాజువాక

## నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం



బాడంగి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్: బాడంగి సిహెచ్ సి ఎదురుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ఆదివారం ఉదయం ప్రారంభిస్తున్నట్లు బాడం గి మండలం వైకాపా పార్టీ అధ్యక్షుడు బి వెంకట్ నాయుడు తెలిపారు శనివారం ఆయ న విలేకరులతో మాట్లాడుతూ పార్టీ కార్యాలయం ను ఎంఎల్ఏ శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు చేతులు మీదుగా ప్రారంభిస్తారు అని ఆయన అన్నారు కావున ఈ కార్యక్రమం నాకు వైకాపా పార్టీ తాజా మాజీ ప్రజాప్రతి నిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు రావాలని ఆయన కోరారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాలకు భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: లెండి ఇంజనీరింగ్ కళాశాలలో, సెంచూరియన్ యూనివర్సిటీలో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి భవనాలను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి శనివారం పరిశీలించారు. ప్రతీ అంతస్తును, భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా గదుల వైశాల్యాన్ని, వసతులను తెలుసుకున్నారు. స్ట్రాంగు రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలు, రిసెప్షన్ సెంటర్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పార్కింగ్ ఏర్పాట్లకు అవసరమైన స్థలాలను, భవనాలను గుర్తించారు. ప్లాన్లను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఆయా కళాశాలల యాజమాన్య ప్రతినిధులతో చర్చించారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, డెంకాడ తాశిల్దార్ జె.రామారావు, విజయనగరం తాశిల్దార్ పివి రత్నం, లెండి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివి రమణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరిబాబు, సెంచూరియన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, డిప్యుటీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి 3 నుండి బాలల సినీ ఉత్సవం



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: విజయనగరంలో తొలిసారి బాలల సినీ ఉత్సవం (చిల్డ్రన్ ఫిల్మ్ ఫెస్టివల్) నిర్వహించనున్నామని ఎన్ సి ఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం ఉదయం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవ ఆహ్వాన ప్రతులను విడుదల చేసి మాట్లాడుతూ ఈ ఉత్సవం కోసం ఒక కమిటీ వేసారని, కమిటీకి తాను ఛైర్మన్‌గాను, మండా రవి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గాను, నారాయణం నిత్య, ధవళ వెంకటరావులు కో- ఛైర్మన్ లు గాను వ్యవహరిస్తున్నారు. మార్చి 3వ తేదీనుండి 15వ తేదీ వరకు కామెడీస్ ఆఫ్ చార్లీ చాప్లిన్ అనే పేరుతో బాలల సినీ ఉత్సవం నిర్వహించనున్నామని అన్నారు. ఈ ఉత్సవం రోటరీ క్లబ్ ఫోర్ట్, విజయనగరం ఫిలిం సొసైటీ, ఎన్ సి ఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండా రవి, రోటరీక్లబ్ ఫోర్ట్ అధ్యక్షులు డాక్టర్ సంతోష్, సెక్రటరీ అభిషేక్, రిక్కీ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పాలన అంతా భూ కబ్జాల మయం

## సోంపురం సభలో టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ ధ్వజం



లక్కవరపుకోట, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: వైకాపా పాలన అంతా భూ కబ్జాలు మయమైందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. ప్రభుత్వ భూములు,చెరువులు ఆక్రమించుకొని ప్రజాధనాన్ని వేలకోట్లు వైకాపా నాయకులు అక్రమంగా సంపాదించు కుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. శృంగవ రపుకోట నియోజకవర్గ ము వేపాడ.. లక్కవరపుకోట మండల సరిహద్దు సోంపురం గ్రామంలో శనివారం శృంగవరపుకోట నియోజ కవర్గ టిడిపి ఇంఛార్జి కోళ్ళ లలిత కుమారి అధ్యక్షతన జరిగిన శంఖారావం సభలో అశేష జనవాహిని ఉద్దేశించి లోకేష్ వైకాపా పాలనపై విరుచుకుపడ్డారు. రౌడీయిజం, దౌర్జన్యాలతో రాష్ట్రం అతలా కుతలం అవుతుం దని ఆయన ఆక్షేపించారు. పెందుర్తి నుండి ఎస్.కోట మీదుగా అరకు వరకు ఆరు లైను ల రహదా రుల నిర్మాణం గాలికి వది లేశారని ఆయన విమ ర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ఆక్రమించుకొన్న స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టారని ఆయన ఆరోపించారు. ఉత్తరాంధ్రలో అభివృద్ధి కార్యక్రమాలు చేయని నేతలు రాబందుల్లా దోచుకున్నారని విమర్శించారు. బొత్స ఫామిలీ ఉత్తరాంధ్రకు పట్టిన కేన్సర్ కాయ లాంటి వారని వై వి సుబ్బారెడ్డి విజయసాయి రెడ్డి బొత్స లు ఉత్తరఆంధ్ర ను నాశనం చేస్తున్నారని విమర్శించారు రెండు నెలల్లో అధికారంలోకి వస్తామన్నారు.జనసేన. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని 20 లక్షల ఉద్యోగాల కల్పన కోసం ప్రతి ఏడాది జాబ్ క్యాలండర్ ప్రకటిస్తామన్నారు నిరుద్యోగులకు 3000 ఉద్యోగ భృతి పాటశాలలకు వెళ్లే ప్రతి విద్యార్థికి 15000 కుటుంబం లోఎందరు చదివితే అందరికి ఇస్తామని 45 ఏళ్ళ నిండిన ప్రతి మహిళకు 1500 ఇస్తామన్నారు .సూపర్ సిక్స్ పధకాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని ఆయన కార్యకర్తలు కి సూచించారు. మినీ మ్యానిఫెస్టో అంశాలను వివరించారు. సూపర్ సిక్స్ కిట్లను ఆయన కార్యకర్తలు కి అందించారు. కార్యకర్తలే తన సైన్యం అన్నారు. పెద్ద సంఖ్యలో జనం హాజరైన సభ ఆద్యంతం జై టిడిపి, జై జనసేన నినాదాలు మార్మోగింది. సభ తెలుగుదేశం, జనసేన అనుకూల నినాదాలు తో ప్రతిధ్వనించింది. నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి కోళ్ళ లలిత కుమారి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త వబ్బిన సత్యనారాయణ వేదిక పై ఆశీనులయ్యారు.వబ్బిన, కోళ్ళ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సర్కారుపై విరుచుకుపడ్డారు.

# వాలంటీర్లే ప్రజలకు సంక్షేమ సారధులు

## వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంభంగి



బొబ్బిలి, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేద ప్రజల చెంతకు చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న వాలంటీర్లే సంక్షేమ సారధులని బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు.శనివారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో మున్సిపల్ ఛైర్మన్ అధ్యక్షతన నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కులమత రాజకీయాలకు అతీతంగా 98.5% హామీలను నేరవేర్చారని తెలిపారు. బొబ్బిలి పట్టణ పరిధిలో సేవా వజ్ర-1,సేవా రత్న-5,సేవా మిత్ర-310 మందికి సేవా పురస్కారాలు ప్రదానోత్సవం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధుల్లా పనిచేస్తున్న వాలంటీర్లు నిష్పక్షపాతంగా ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించి జగన్మోహన్ రెడ్డి కి వెన్నుదన్నుగా నిలవాలన్నారు. అనంతరం సేవా వజ్ర, సేవా రత్న, పొందిన వాలంటీర్లకు ఆయన చేతులు మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, వైస్ ఛైర్మన్ చెలికాని మురళీకృష్ణ, గోళగాన రమాదేవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, టౌన్ జేసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జెఏసి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమం విజయవంతం



బొబ్బిలి, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: రాష్ట్ర జె.ఎ.సి. పిలుపు మేరకు శనివారం జె.ఎ.సి. బొబ్బిలి తాలుకా యూనిట్ అధ్వర్యంలో బొబ్బిలి ఎ.పి.ఎన్. జి.ఒ. హోమ్ నుండి గాంధీ బొమ్మ మీదుగా తహశీల్దార్ వారి కార్యాలయం వర కు ర్యాలీ నిర్వహించడమైనది. తదుపరి తహశీల్దారు వారి కార్యాలయ ఆవరణ లో ధర్నా కార్యక్రమం నిర్వహించడమైనది ఈ కార్యక్రమము నకు జె.ఎ.సి. బొబ్బి లి తాలూకా యూనిట్ ఛైర్మెన్ సూర్యనారాయణ అధ్యక్షత వహించితిరి. ఈ ధర్నాకార్యక్రమములో జె.ఎ.సి. బొబ్బిలి తాలూకా యూనిట్ ఛైర్మెన్ సూర్యనారాయణ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఎన్ ఎం ఆర్, డైలీ ఫుల్ టైమ్ వర్కర్స్ యొక్కసమస్యలు పై మాట్లాడితిరి. జె.ఎ.సి. బొబ్బిలి తాలూకా యూనిట్ కార్యదర్శి రామారావు ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులు వారి యొక్క పెండింగ్ లో ఉన్నసరెండర్ లీవు లు, జి.పి.యఫ్.లు, ఎ.పి.జి.యల్.ఐ.బిల్లులు, డి.ఎ. బకాయలు వెంటనే చెల్లిం చమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసితిరి. ఈ కార్యక్రమములో పెన్షన్ సంఘం నుండి రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రౌతు రామ మూర్తి, కర్రీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు సంఘాలు నుండి యుటిఎఫ్ కి చెందిన రాష్ట్ర నాయకురాలు కె.విజయ గౌరి, వి.ప్రసన్నకుమార్ గమ ఎస్ టి యు జిల్లా నాయకులు కె.జోగారావు, కె.బాబు రావు, ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు జె.సి.రాజు బి.జోగినాయుడు, ఎపిటిఎఫ్ 1938 జిల్లా నాయకులు సి.హెచ్.వెంకటరమణ, బి.రవికుమార్, సీఐటీయు [illegible] సచివాలయం ఉద్యోగుల సంఘం నాయకులు యు.వెంకటనాయుడు ఏపిఎన్జివో వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి రామారావు ఉద్యోగులు సమస్యలు మరియు వారు పడుతున్న ఇబ్బందులు గురించి మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు మరియు పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారని తెలిపారు.

# విజయనగరం

## ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయాల నుంచి తప్పు కుంటా

### - పట్టణంలో అసలు ఇసుక రిచ్‌లు ఉన్నాయా?
### - డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: తనపై ప్రతిపక్ష నాయకులు చేసిన ఆరోపణలు రుజువు చేసినట్లయితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సవాల్ విసిరారు. శనివారంస్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారా లోకేష్ అశోక గజపతి రాజు చేసిన ఆరోపణలపై ఆయన ఘాటుగా స్పందించారు. నిన్నటి రోజున నగరంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన శంఖారావం కార్యక్రమంలో నారా లోకేష్ చేసిన ఆరోపణలు అర్థరహితమని అన్నారు. స్క్రిప్ రైటర్లు ఇచ్చిన రాతలను మాట్లాడుతూ అవాస్తవ ప్రసంగాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. తాను గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు చేసిన ఆరోపణలు క్షమించరాని వని దీనికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఏదైనా మాట్లాడితే ప్రజలు నమ్మే విధంగా ఉండాలని బూటకపు మాటలతో పబ్బం గడపటం తెలుగుదేశం పార్టీకే చెల్లిందని అన్నారు. ఇసుక కుంభకోణం జరిగిందని మరో నాయకురాలు మాట్లాడుతున్నారని అసలు నగరంలో ఇసుక రీచ్ లు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఏ విషయం తెలియకుండా నోటికి వచ్చిన మాటలు ఆరోపణలు చేస్తే ప్రజలు క్షమించరని అన్నారు. గుంకలాం ప్రాంతంలో పేదల భూములను తాము కొనుగోలు చేసినట్లు ఆ ప్రాంతవాసులు ఎవరైనా పైడితల్లమ్మ ఆలయానికి వచ్చి ప్రమాణం చేస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పకుంటానని సవాల్ విసిరారు. ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం లేనిపోని అవాస్తవాలు మాట్లాడటం తెలుగుదేశం పార్టీకే చెల్లిందని అన్నారు. ప్రజలకు చేసిందేమీ చెప్పలేక అధికారపక్షంపై బూటకపు మాటలు మాట్లాడడం అలవాటుగా మారింది అన్నారు. హైదరాబాద్ ఢిల్లీలో కూర్చున్న వ్యక్తికి నగర పరిస్థితి ఏం తెలుస్తుందని పరోక్షంగా అశోక్ గజపతి రాజు ను ఉద్దేశించి అన్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక లేనిపోని అవాకలు చవాకలు మాట్లాడుతున్నారన్నారు. ఏ అభివృద్ధి పని చేపట్టిన తాను స్వయంగా కూర్చుని ఆ పని పూర్తి అయ్యేవిధంగా చూస్తున్నానని ఈ విషయం ప్రజలందరికీ తెలుసునని అన్నారు. ఏ నాయకుడు ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో ప్రజలే తెలుగుదేశం పార్టీకి బుద్ధి చెబుతారని అన్నారు. దాసన్నపేటలో వాటర్ ట్యాంక్ ఎవరు కట్టించారో అక్కడ ప్రజలు అడిగితే తెలుస్తుందని అన్నారు. ఐదు రోజులకోసారి తాగునీటిని పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు నేడు రోజు విడిచి రోజు నీటి పంపిణీ చేస్తున్న తమ పాలన చూసి ఓర్వలేక మాట్లాడుతున్నారన్నారు. కరోనా సమయంలో ప్రజలకు భరోసాగా నిలిచి సహాయ సహకారాలు అందించడం వల్లనే తమ పార్టీపై అభిమానం పెంచుకున్న ప్రజలు 48 కార్పొరేట్ స్థానాలను గెలిపించారని, కేవలం ఒకే ఒక్క స్థానంలో తెలుగు దేశం పార్టీని నిలబెట్టారని ఈ విషయంపై ఆత్మావలోకనం చేసుకోవాలని అన్నారు. వాస్తవ పరిస్థితులపై మాట్లాడే తప్పా లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలకు దగ్గరవు తామనుకోవడం దురాశే అవుతుందని అన్నారు. ఈ సమావేశంలో మేయర్ విజయలక్ష్మి, మండల పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, జడ్పిటిసి కెల్ల శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ ముచ్చు లయ యాదవ్, ఫ్లోర్ లీడర్ ఎస్వివి రాజేష్, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు, కోలగట్ల తమ్మన్న శెట్టి,డా.వి.యస్.ప్రసాద్,మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు,జోనల్ ఇన్చార్జిలు తమ్ము, దూబే, మారం బాల బ్రహ్మారెడ్డి, బొద్దాన అప్పారావు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# పార్వతీపురం

## జెసి గోవిందరావుకు ఘనంగా వీడ్కోలు

### - వృత్తి పట్ల చిత్తశుద్ధి నిబద్ధత గల వ్యక్తి
### - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రశంస



పార్వతీపురం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు సాధారణ బదిలీల్లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా జేసీగా బదిలీపై వెళ్లారు. శనివారం జెసి గారి వెళుతున్న సందర్భంలో జిల్లా పాలన యంత్రాంగం కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనధికాలంలోనే మన్యం జిల్లా పరిధిలో జెసి ఆర్ గోవిందరావు వృత్తి పట్ల చూపించిన నిబద్దత చిత్తశుద్ధి మూలంగా అప్పారా గౌరవాన్ని యంత్రాంగంలో సముచిత స్థానాన్ని పొందగలిగారని ప్రశంసించారు. బాధ్యతల పట్ల చేపట్టిన దృక్పథం ప్రత్యేక స్థానాన్ని పొందే విధంగా గోవిందరావుకు దక్కిందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదోన్నతలతో పాటు పెద్దల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. వీడ్కోలు సందర్భంగా జెసి గోవింద రావు మాట్లాడుతూ తాను గతంలో ఆర్డీవో గా పనిచేసిన ప్రదేశానికే పదోన్నతపై జేసీగా వచ్చి బాధ్యతలు చేపట్టడం వ్యక్తిగతంగా సంతోషాన్ని ఇచ్చిందని బాధ్యతల కాలంలో కలెక్టర్ నిశాంత్ కుమార్ తనకు చేసిన వృత్తిపరమైన దిశా నిర్దేశం సూచనలు సలహాలు మేరకు తూచా తప్పకుండా ముందుకు పోవడంతో పార్వతీపురం మన్యం జిల్లాలోని తాను కొనసాగించిన పథకాలు రాష్ట్రస్థాయిలో మొదటి ఐదు స్థానాలలో నిలవడానికి కారణం అయ్యిందని అందుకు సదా కలెక్టర్కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని నివేదించారు. ఉన్నత అధికారుల ప్రోత్సాహంతో పాటు సహచర సిబ్బంది శ్రమ మూలంగా తాను పట్టిన బాధ్యతలు మెరుగైన ఫలితాలు సాధించానని సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా పరిధిలోని పలు శాఖల ఉన్నతాధికారులు జెసిపి వీడ్కోలు పలకడం కనిపించింది. కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ జి కేశవ నాయుడు పాలకొండ పార్వతీపురం ఆర్డీవోలు వివి రమణ జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఈ డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజి డీఈవో పగడాలమ్మ జిల్లా ఖజానాధికారి ఏ మన్మధరావు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో వాహనాల వేలంపాట



పాలకొండ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్: పాలకొండ పోలీసు స్టేషన్ ఆవరణ లో పాలకొండ పి.యస్ ఎక్సైజ్ కేసులలో మరియు నాటుసారాకేసు లలో సిజ్ చేయబడన అటో (02) బైక్ (1) లను డి.ఎస్.పి జీవి కృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం వేలం వేశారు. పాలకొండ వీర ఘట్టం, ధోనుభాయ్ సీతంపేట పోలీస్ స్టేషన్లో సీజ్ చేయబడిన వాహనాలను పాలకొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో వేలంపాట నిర్వహించారు వాటి లో రెండు ఆటోలు కు 24,400 పాడగా ,బైక్ 31,500/-లకు పాడినారు.మరియు ఎక్సైజ్ కేసులలో మరియు నాటుసారాకేసు లలో సిజ్ చేయబడన ప్రాపర్టీని చేయగా నాటుసారా 5కేసులలో 340 లీటర్లు మరియు 1 ఎక్సైజ్ కేసులో 52 బాటిల్స్ ను పాలకొండ డి.ఎస్.పి పి .కృష్ణారావు సమక్షంలో ధ్వసం చేశారు. ఎక్సైజ్ కేసులలో మరియు నాటుసారాకేసు లలో సిజ్ చేయబడన ప్రాపర్టీని చేయగా నాటుసారా 9 కేసులలో 169 .8 శ్రీ పాలకొండ డి.ఎస్.పి వి.కృష్ణా రావు సమక్షంలో ధ్వసం చేయడం జరిగింది. దోనుబాయి పి.యస్ ఎక్సైజ్ కేసులలో నాటుసారాకేసు లలో సిజ్ చేయబడన 1 బైక్లను వేలం వేయగా 49000/-కు పాట పాడినారు.మరియు ఎక్సైజ్ కేసులలో మరియు నాటుసారాకేసు లలో సిజ్ చేయబడన ప్రాపర్టీని చేయగా నాటుసారా 6 కేసులలో 73 పాలకొండ డి.ఎస్.పి .కృష్ణా రావు సమక్షంలో ధ్వసం చేయడం జరిగింది వీటి విలువ సుమారు 14600 /- ఉంటుంది .సీతంపేట పోలీస్ స్టేషన్ నందు 22 కేసెస్ నందు 562 లీటర్ల నాటుసార మొత్తం విలువ 112400 చేశారు. ఈ కార్యక్రమం లో పాలకొండ సీఐ చంద్రమౌళి ,వీరఘట్టం ఎస్సై గోవిందా, పాలకొండ ఎస్సై. ప్రశాంత్ కుమార్, సిబ్బంది పాల్గొనారు.

## డంపింగ్ యార్డ్‌కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం



పాలకొండ, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: పట్టణ పౌర సంఘాల ఐక్య వేదిక ఆద్వర్యంలో వివిధ పార్టీలు, మరియు ప్రతినిధి బృందాలు కమిషనర్ ని డంపింగ్ యార్డ్ సమస్య పై శనివారం కలిశారు. ఈ సమ స్య పై కమీషనర్ సర్వేశ్వర రావు వారికి పరిష్కారం కోసం హామీ ఇచ్చారు. 1,2,19,20 వార్డులకు ఆనుకు ని ఉన్న డంపింగ్ యార్డ్ లోని చెత్త వేయము అని, పాలకులు 1,2,19,20 వార్డు ప్రతిని ధులుతో జాయింట్ సమావేశం వేసి వ్రాత పూర్వక మైన మినిట్ కాఫీ ఇస్తాము అని కమిషనర్ హామీ ఇచ్చారని బృంద సభ్యులు తెలిపారు. ఈ కార్య్ర మంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గంటా సంతోష్, ఒకటో వార్డు కౌన్సిలర్ పడాల రాంబా బు (ప్రతినిధి), వైసిపి పట్టణ పార్టీ నాయకులు కోరాడ సూర్య నారాయణ (బాబు), జనసేన పార్టీ నాయకులు పోరెడ్డి ప్రశాంత్, నేత దావాల రమణ, పట్టణ అధ్యక్షు లు కారెపు చిట్టిబాబు, టీడీపీ నాయకులు నమ్మి క్రిష్ణ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌పై ప్రజల్లో అవగాహన అవసరం



పార్వతీపురం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: జాతీయ లోక్ అదాలత్ పై ప్రజల్లో అవగాహన అవసరమని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్ దామోదర రావు అన్నారు. జాతీయ లోక్ అదాలత్ నిర్వహణలో భాగంగా పోలీసు అధికారులతో శుక్రవారం కోర్టులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కారం కావడం ఇరు పక్షాలకు లాభదాయకం అన్నారు. కక్షిదారులు ఈ అంశాలను పరిగణనలోకి తీసుకావాలని అన్నారు. సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కారం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి ఏ రమేష్, అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి డి సౌజన్య, బార్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాస రావు, ఏ పిపి చంద్ర కుమార్, జి వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ సికిల్ సెల్ ఎనిమీయా పరీక్షలు చేయాలి

### : పీవో కల్పనకుమారి



సీతంపేట, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: గిరిజన గ్రామాల్లో చేపడుతున్న సికిల్ సెల్ ఎనిమీయా పరీక్షలు 0 నుండి 40 సంవత్సరాలు వయస్సు ఉన్న ప్రతీ ఒక్కరికీ చేయాలని ఐటిడిఏ పీవో కల్పనకుమారి అన్నారు. శనివారం ఐటిడిఏ పరిధిలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, పీహెచ్ సీ వైద్యాధికారులతో సమావే శం నిర్వహించారు. ఈ సంధర్భంగా పీవో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది తో సమన్వయం చేసుకొని అన్ని గ్రామాల్లో పరీక్షలు చేయాలని అన్నారు. ఇంకా గ్రామాల్లో, పాఠశాలల్లో టెస్టులు చేసుకోనివారు ఉంటే వారిని గుర్తించి టెస్టులు చేయాలని అన్నారు. టెస్టుల రిపోర్టులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతీరోజు చేసిన టెస్టుల రిపోర్టులను ఐటిడిఏ కార్యాల యానికి అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల డీఎం హెచ్ వోలు మీనాక్షి, జగన్నాధరావు, డిప్యూటీ డీఎం హెచ్ వో విజయ పార్వతి, 20.మండలాల ఎంపిడీవోలు, వైద్యాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామలలో వ్యాధినిరోధక టీకా



కురుపాం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: గుమలక్ష్మీపురం మండలంలో చేముడుగుడ గుమ్మగడభవలస గ్రామలలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ ముటక. నారాయణ, వైద్య బృందంతో కలసి శనివారం సందర్శించారు. ముందుగా అక్కడ చిన్నారులకు, గర్భిణీలకు వైద్య సిబ్బంది వ్యాధినిరోధక టీకా వేయడాన్ని ఆయన పరిశీలించారు. గ్రామంలో ఉన్న మొత్తం గర్భిణీ లు ఎంతమంది, ఐదేళ్ళలోపు పిల్లలు ఎంతమంది ఉన్నారు, వారిలో నవజాత శిశువులు వివరాలు, వారి ఆరోగ్య స్థితి,వ్యాక్సినేషన్ మరియు గ్రామంలో జ్వరాలతో ఎవరైనా ఉన్నారా తదితర అంశాలపై సిబ్బందిని ఆరా తీశారు. అక్కడకి వచ్చిన గర్భిణీ, బాలింతలకు చిన్న పిల్లల ఆరోగ్య గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుమ్మగడభవలస గ్రామంలో సందర్శించి, అక్కడ రక్తం తక్కవగా ఉన్న గర్భిణీనీ 102 ని రప్పించి పిహెచ్సికి ఆయన దగ్గర ఉండి పంపించడం జరిగింది. అదే విధంగా ఇంక ఎవ్వరు అయిన రక్త హీనత ఉన్న గర్భవతిలు ఉంటే 102 కి పిల్చి వారికి పి హెచ్సికి పంపించాలి అని వైద్య సిబ్బందికి వారు సూచించారు జ్వర లక్షణాలున్న ఉన్న వారు నీ వైద్య సిబ్బంది నిర్ధారణ పరీక్షలు చేసి, అవస రమైన మందులు ఇవ్వలి అని వారు సూచంచరు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ జయగౌడ్, యారయ్యమ్మా, ఏఎన్ఎమ్ భాగ్యలక్ష్మి, దమయంతి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇప్పగూడలో సంఖరావం



సీతంపేట, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టతమకంగా మొదలు పెట్టిన బాబుషరిటి భవిష్యత్తు గారంటీ ప్రోగ్రాం నీ మన ప్రియతమ నేత యువగళం రథ సారథి నారా లోకేష్ ,పాలకొండ నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి జయకృష్ణ ఆదేశాల మేరకు శంఖరావం రిజిస్ట్రేషన్ లో భాగంగా సీతంపేట మండల కన్వీనర్ తోట ముఖలింగం మరియు ఐటీడీపి నియోజకవర్గం కోఆర్డినేటర్ ఇమరక పవన్ ఆధ్వర్యంలోలో శంఖరావం రిజిస్ట్రేషన్ ఇప్పగుడ లో ప్రారంభించటం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఎల్ ఎ మిన్నరావు,కె ఎస్ ఎస్ రమేష్, బాల రాజు, సాయి, చిన్న కార్యకర్తలు అభిమానులు పలుగొనటం జరిగింది.

# ఆలయ నిర్మాణానికి విరాళం



వి మాడుగుల, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: మాడుగుల మండలం తాటిపర్తి పంచాయతీ శ్రీరామాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి తాటిపర్తి గ్రామం నుండి ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు మాడుగుల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావును సహాయం చేయాలని కోరారు. ఈ మేరకు ఆయన స్పందించి రూ.10వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాశీపురం బూత్ ఇన్‌చార్జ్ అల్లంగి శంకరావు, చలుగు ప్రసాద్, చలుగు లక్ష్మి గడుతూరి వరలక్ష్మి, పాగి మణి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సౌకర్యం కల్పించడంలో నిర్లక్ష్యం తగదు



దుం(బ్రిగుడ, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: గిరిజన గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు కిరసాని రమేష్ అన్నారు. మండలంలోని ' పోతంగి పంచాయతీ పంతలచింతలో ఆ పార్టీ నాయకులతో శనివారం సదంర్శించారు. రక్షిత తాగునీటి సరఫరాలో ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్న ముందస్తు ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవవడం సరికాదన్నారు. పంతల చింత గ్రామంలో రక్షిత తాటునీటి సరఫరా వారానికి రెండే రోజులు చేస్తే ఎలా దాహం తీర్చుకుంటారని ఆయన ప్రశ్నిం చారు. ప్రభుత్వం స్పందించి పంతలచింతలో తాగునీటి అవసరాలను తక్షణమే తీర్చాలని అందిన డిమాండ్ చేశారు.

## సోలార్ ఇరిగేషన్ యూనిట్లుతో అధిక దిగుబడులు సాధ్యం



పాడేరు, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: సోలార్ ఇరిగేషన్ యూనిట్లు వినియోగించి అధిక వ్యవసాయ దిగుబడులు సాధించాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ స్పష్టం చేసారు. అందుబాటులో ఉన్న జల వనరులను వినియోగించుకుని ఏడాదికి రెండు పంటలు పండించాలని సూచించారు. సిసిడిపి నిధులతో గిరిజన రైతులకు ఐటిడి ఏ కార్యాలయం వద్ద శనివారం సోలార్ ఇరిగేషన్ యూనిట్లను పంపిణీ చేసారు. కొయ్యూరు మండలానికి చెందిన ఆరుగురికి ఉచితంగా సోలార్ ఇరిగేషన్ యూనిట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.1.15 లక్షల విలువైన సాగునీటి యంత్రాలను గిరిజన రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. 110 యూనిట్లు గిరిజన రైతులకు పంపిణీ చేయడానికి లక్ష్యంగా నిర్దేశించుకుని ఇప్పటి వరకు 103 యూనిట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ దిగుబడులు సాధించడానికి గిరిజన రైతులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి. ఎస్. ప్రభాకరరావు, ప్రాజెక్టు వ్యవసాయాధికారి కె. ఝాన్సీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా విద్యార్థులకు ప్లాంక్‌లు వితరణ



దేవరాపల్లి, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లోని టెన్త్, ఇంటర్మీడియట్ విద్యార్థినులకు దేవరాపల్లికి చెందిర రంది వెంకటరావు తన సొంత నిధులతో పరీక్ష అట్టల(ప్లాంక్)ను వితరణ చేశారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి-1 బి. పడాలాస్, ఎంఈవో-2 వి. ఉషారాణి, జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు, జేసిఎస్ మండల కన్వీనర్ కె.వి. రమణ, ప్రజా స్వామ్య పరిరక్షణ మండల అధ్యక్షుడు కొరుపోలు శ్రీను తదితర చేతులు మీదుగా అందజేశారు. టెన్త్ క్లాస్ విద్యార్థినులు 35 మందికి, ఇంటర్మీయ ఫస్టియర్ విద్యార్థినులు 38 మందికి, సెకండియర్ విద్యార్థినులు 12 మందికి ప్లాంక్లను అందజేశారు. విద్యార్థినులను ప్రోత్సహించడంలో భాగంగా ప్లాంక్లను అందజేసిన రంధి వెంకటరావును ఎంఈవో-1, ఎంఈవో-1, కె.వి.రమణ, శ్రీను, కేజీబివి ప్రిన్సిపాల్ సిహెచ్. భువన మాధురి అభినందించారు.

## బోయిలకింతాడలో వలంటీర్లను సత్కారం



దేవరాపల్లి, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమల్లో క్షేత్ర స్థాయిలో నిస్వార్థంగా సేవలందిస్తూ వలంటీర్లు ప్రజా మన్ననలు పొందుతున్నారని వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ బూరె బాబురావు అన్నారు. ఈ మేరకు బోయిలకింతాడ సచివాలయం పరిధిలోని వలంటీర్లను శనివారం సాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను ఆయన చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్ల సేవలను ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు సేవలందించి ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయితీ సెక్రటరీ జామి అప్పారావు, ఎంఎల్వో అన్నం పవన్కుమార్, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలు మరువలేనివి

- సేవారత్నకు ఎంపికైన పెనుగంటి ఉషకు సత్కారం
- సన్మానించిన జడ్పీవైస్ చైర్మన్ బాపూజీ నాయుడుల



గరుగుబిల్లి, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: సంక్షేమ పథకాలు తో పాటు ఇతర అభివృద్ధి కార్య క్రమాల అమల్లో ఎటువంటి పక్షపాతము, అవినీతికి తావు లేకుండా క్షేత్రస్థాయిలో విశేష సేవలం దిస్తున్న వాలంటీర్ల సేవలు మరువ లేనివని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరశర్ల బాపూజీనా యుడులు అన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామ సచివాలయం నుండి సేవా రత్నకు ఎంపికైన పెనుగంటి ఉషను జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు తో పాటు, గ్రామపంచాయతీ సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి, ఎంపీటీసీ సభ్య రాలు బొంగు గౌరమ్మ, ఎంపీడీవో కార్యాలయం ఏఓ నాలి అర్జునరావు, ఈవో పీఆర్డి ఎల్ గోపాలరావు, గ్రామ పంచాయ తీ కార్యదర్శి ఉప్పల పెద కోటేశ్వరరావులు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్ర మంలో పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాపూజీనాయుడు పుట్టినరోజు వేడుకలు

జడ్పీవైస్ చైర్మన్ బాపూజీ నాయుడు శుభాకాంక్షలు తెలియ జేసిన పలువురు



గరుగుబిల్లి, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ జెడ్ పి వైస్ చైర్మ న్ మరిశర్ల బాపూజీ నాయుడు పుట్టినరోజు వేడు కలను శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా మండల పరిధిలోని రావివలస గ్రామంలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని రావు పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు, (మహేష్ ) వంగల శ్రీధర్, చింతాడ తవిటాచారి, కుసిరెడ్డి రమేష్, చింతాడ రుద్ర కోటేశ్వర రావు, తదితరులు శుభాకాం క్షలు తెలియజేశారు. అదేవిధ ముగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి గౌరు నాయుడు, గుంట్రెడ్డి చంద్రశేఖర రావు, దాసరి మాధవ నాయు డు, తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తోటపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

అధికసంఖ్యలో తరలివచ్చిన భక్తులు



గరుగుబిల్లి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్: మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో పవిత్ర నాగావలి నదీతీర మున వేంచేసి ఉన్నప్రముఖ పుణ్య క్షేత్రం, కలియుగ ప్రత్యక్షదైవం, ఉత్తరాంధ్ర లోచినతిరుపతిగా పేరుగాంచిన శ్రీ వేంకటేశ్వర స్వామి, ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవెంక టేశ్వర స్వామి మరియు పద్మా వతి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు.ముందుగా శ్రీ స్వామి వారికి తలనీలాలు సమర్పించి తదుపరి పవిత్ర నాగావళి నదిలో స్నానమా చరించి శ్రీస్వామివారికి అభిషే కములు పూజలు నిర్వహించా రు.శ్రీస్వామివారి దర్శనంకి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమమును ఏర్పాటు చేయడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహణా ధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం గంట శ్రీధర్ నాయుడు, పేడారపు పోలిరాజు, ఆలయ కమిటీ సభ్యులు వడ్డి మహేశ్వరరావు (మహేష్) తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దవోలు ఉల్లిభద్ర గ్రామాల్లో వాలంటీర్లకు వందనం

- సేవామిత్రలకు ఎంపికైన వాలంటీర్లకు ఘనంగా సన్మానం
- జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు



గరుగుబిల్లి, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉద్దవోలు, ఉల్లిభద్ర గ్రామ సచి వాలయాల పరిధిలో శనివారం వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. వాలం టీర్లకు వందనం కార్యక్ర మంలో భాగంగా ఉద్దవోలు, ఉల్లిభద్ర, గ్రామ సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న వాలంటీర్లకు సేవామిత్ర పురస్కారాలతో సత్కరించారు. ఈసందర్భంగా వాలంటీర్లు ముడిలి శంకర్రావు, మర్రి సింహాచలం ,సుర్ల ప్రవీణ, రౌతు ఝాన్సీ, అల్లు నాగా ర్జున తెలికి తవింటిదొర , యేగిరెడ్డి సాహితికుమారి ,వాని గురు వులు, కర్రి దేవి గంటేడ సర్వే శ్వరరావు తదితరులను ఉమ్మడి జిల్లాలు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు, గ్రామపం చాయతీ సర్పంచ్ శెట్టి దివ్య లక్ష్మి , ఎంపీటీసీ సభ్యురాలు బొంగు గౌర మ్మ ,ఎంపీడీవో కార్యాల యం ఏవో నాలి అర్జునరావు తది తరులు ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు మాట్లాడుతూ అర్హులందరికీ పార దర్శకంగా ప్రభుత్వ పథ కాలు అందడానికి, ప్రభుత్వా నికి మంచి పేరు రావడానికి వలంటీర్లే కారణమని అభినం దించారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా వలంటీర్లే గుర్తుకొస్తు న్నారని, వారు వ్యవస్థలో కీలకంగా మారారని ప్రశంసిం చారు. ఈ కార్యక్ర మంలో ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు చింతల వెంకట కురి మినాయుడు, ఉప్పల పెదకోటే శ్వరరావు, అద్దూరి లలిత కుమారి, తదితరులు పాల్గొ న్నారు.

# ఉపాధ్యాయులకు నోటీసులు



దుం(బ్రిగుడ, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: సీపీఎస్, జీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు చేపట్టిన ఛలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా ప్రభుత్వం పోలీసుల ద్వారా ఉపాధ్యాయులకు నోటీసులను అందజేశారు. మండల కేంద్రం దుం(బ్రిగుడ పోలీసు స్టేషన్లో యూటీఎఫ్ నాయకులను శనివారం పోలీసులు పిలిపించి నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మహేశ్వరరావు మాట్లాడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుంటే నోటీసులు అందించి ఉద్యమాన్ని నీరుగారుస్తా మని ప్రభుత్వం పూనుకోవడం సరికాదన్నారు. పాత పెన్షన్ విధానం అమలు చేసేంతవరకు పోరాడతామమన్నారు. ఓట్ ఫర్ ఓపీఎస్ నినాదంతో ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు శెట్టి బాలక్రిష్ణ, నాయకుడు దుక్కు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ముద్దు నాన్ లోకల్ వద్దు



పాయకరావుపేట, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: వైసిపి టికెట్ స్థానికులకే కేటాయించాలని వైకాపా నాయకుడు,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయన వర్గానికి చెందిన వైసిపి నాయకులు,కార్యకర్తలు పాయకరావుపేట పాండురంగ స్వామి దేవస్థానం వద్ద నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి జగన్ ముద్దు నాన్ లోకల్ వద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గూటూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఇన్చార్జిగా నియమించబడ్డ రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు ఒక వర్గాన్ని మాత్రమే పట్టించుకుంటున్నారని,పార్టీ కోసం ఇన్నాళ్లు కష్టపడ్డ మమ్మల్ని దూరం పెట్టారని ఆరోపించారు.పార్టీలో అందర్నీ కలుపుకొని పోయే విషయంలో కంబాల జోగులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం లో అక్కడ స్థానికులకే సీట్లు కేటాయించారని ఇక్కడ కూడా స్థానికులకే సీటు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ విషయం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,వై.వి సుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.లోకల్ వ్యక్తికి టికెట్ ఇస్తే తామంతా కష్టపడి అఖండ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మాజీ మండల అధ్యక్షుడు దనిశెట్టి బాబురావు,దేవవరపు సూర్య చక్రం,వైస్ ఎంపీపీ పల్లెల మణికంఠ స్వామి,నెలపర్తి అర్జున్, ధనిశెట్టి బుజ్జి,తోట జమీల్, బీ.సీ నాయకుడు కేశనకుర్తి సత్తిబాబు,తాటిపాక లోవ రాజు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చలో విజయవాడ పోస్టర్ల ఆవిష్కరణ



గొలుగొండ, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: పాతపెన్షన్ రద్దుకై ఈ నెల 18న ఛలో విజయవాడ (ఓట్ ఫర్ ఓపీఎస్) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ సిపిఎస్ఈఏ జిల్లా ఉపాధ్యక్షులు జి.రవీంద్రబాబు పిలుపునిచ్చారు. శనివారం జోగంపేట హైస్కూల్లో పోస్టర్లను ఆవిష్కరించారు. రవీంద్రబాబు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధానం రద్దు చేసే నిర్వహించే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే సుదీర్ఘ కాలం ప్రభుత్వ ఉద్యోగిగా ప్రభుత్వంలో భాగంగా ప్రజలకు సేవలందించిన ఉద్యోగి జీవితం, ఉద్యోగ విరమణ అనంతరం ఈ సిపిఎస్, జిపిఎస్‌ల కారణంగా ఎంతో దుర్భరం అవుతుందని, ఇలాంటి ఈ పెన్షన్ హామీ కూడా ఇవ్వని ఎన్నో రాష్ట్రాలు తొలగించి, పాత పెన్షన్లను పునరుద్దరణ చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శంకర్రావు, లోవరాజు మణేశ్వరరావు, కుమారి మహాలక్ష్మి, బాను చందర్, చైతన్య, ఇతర ఉపాధ్యాయులు, ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఎల్‌పురంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం



గొలుగొండ, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో గ్రామ సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత అధ్యక్షతన వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎల్ పురం -1 నుండి ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లు గొంప గోవింద్‌కు సేవా వజ్రా రూ.45వేలు, అద్దాల ప్రశాంత్‌కి సేవా రత్న రూ.30వేలు, మిగిలిన 41 మంది వలంటీర్లకు నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర నాయుడు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి చేతుల మీదుగా సన్మాన పత్రాలు అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల మధ్యకు తీసుకుని వెళుతూ మంచి సేవలు అందించిన వారికి ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికి గ్రామ పంచాయితీ నుండి మేము ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, వైస్ సూపర్ సర్పంచ్ కుందుల పెదబాబులు, ఎంపిటిసి చింతల బుల్లిప్రసాద్, మామిడి కృష్ణ, వీఆర్వో సాంబమూర్తి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

: కొవిరి వెంకటేష్



నక్కపల్లి, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని జాతీయ మత్స్యకార సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కొవిరి వెంకటేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 10 కులాలను ఈ నెలలో ఎస్టీ జాబితా లో చేర్చాలని రాజ్యసభ,లోక్ సభ లో ప్రవేశ పెట్టిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర తో ఆ కులాలకు ఎస్టీ హోదా దక్కుతుంది. ఎప్పటినుండో మత్స్యకారులను ఎస్టీ జాబితా లో చేర్చాలని డిమాండ్ చేస్తున్న మా మత్స్యకారుల మొరను ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయి .మత్స్యకారులకు ఎస్టీ హోదా కల్పిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత మాట మారుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి తీరాని నమ్ముకొని అభివృద్ధికి ఆమడ దూరంగా,స్థితిగతులు మారని, మా మత్స్యకారుల గోడును పట్టించుకునే ప్రభుత్వాలే కరువయ్యాయి. మత్స్యకా రులు పట్టించుకోని ప్రభుత్వాలను తగిన మూల్యం చెల్లించుకుంటాయని అన్నా రు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని,మత్స్యకార గుర్తింపు కార్డుకలిగిన ప్రతి ఒక్కరికీ వేట నిషేధ పరిహారం అందజేయాలని,మత్స్యకారులకు రాష్ట్ర,జిల్లా పదవులలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.రాబోయే ఎన్నికలలో మత్స్యకారులను ఎస్టీ జాబితా లో చేర్చే అంశం పై ఏ పార్టీలు మ్యానిపేస్టో లో హామీ ఇచ్చే వారికి మత్స్యకారులు మద్దతు ఉంటుందన్నారు.

# ఎస్సీ నియోజకవర్గాల్లో మాదిగలకు 50 శాతం టిక్కెట్లు కేటాయించాలి



పాయకరావుపేట, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ఎస్సీ రిజర్వేషన్ ఉన్న నియోజకవర్గాల్లో మాదిగలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రాబోయే ఎన్నికల్లో టిక్కెట్లు కేటాయించేందుకు అన్ని పార్టీల అధిష్టానాలు చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రవి అనంత కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 29 ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాలు ఉన్నాయని, ఇందులో 50 శాతం మాదిగలకు పార్టీల అధిష్టానాలు టిక్కెట్లు కేటాయించి ప్రోత్సహించాలని కోరారు. మాదిగల్లో మేధావులు ఉన్నారని, రాజకీయ అనుభవం ఉన్నవారు ఉన్నట్టు తెలిపారు. స్వాతంత్రం వచ్చిన దగ్గర నుంచి ఏ పార్టీ కూడా మాదిగలకు 50 శాతం టిక్కెట్లు కేటాయించ లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు డొక్కా అజయ్ బాబు,ప్రధాన కార్యదర్శి చిందాడ దేవుడు,తుని నియోజకవర్గ అధ్యక్షులు పలివెల శివమణి,రమేష్,సతీష్,ముప్పిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాకవరపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బంతు రమణ



మాకవరపాలెం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: మాకవరపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బంతు రమణ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం పార్టీ జిల్లా అధ్యక్షులు బడ్డు శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. బంతురమణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన తహశీల్దార్



మాకవరపాలెం, ఫిబ్రవరి 17, మేజర్‌న్యూస్: మండలంలో సుమారుగా 20 ఓటర్ పోలింగ్ స్టేషన్‌లను మాకవరపాలెం తహశీల్దార్ మురళీమోహన్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బిఎల్ఓలకి, వీఆర్వోలకి పోలింగ్ మీద అవగాహన కల్పంచారు. అనంతరం పోలింగ్ స్టేషన్లో మౌలిక సదుపాయాలు తాగునీరు, విద్యుత్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్వోలు బిఎల్వోలు పాల్గొన్నారు.